Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9695824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 148, పేజీలు - 08
ఆదివారం, ఆగష్టు 20, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# సిట్టింగ్‌ల మార్పు తథ్యం

## - కారులో నుంచి గులాబీ బాస్ దించేది వీరినే




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలకు నోటిఫికేషన్ రాకముందే బీఆర్‌ఎస్‌లో హడావుడి మొదలయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కసరత్తు మొదలు పెట్టారు. 2018లో కేక్ వాక్ లా ఉన్నట్టు ఇప్పుడు పరిస్థితి లేకపోవడంతో గులాబీ బాస్ ఆచితూచి నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను ఈసారి తప్పించే అవకాశం ఉన్నట్టు సమాచారం. గతంలో పలుమార్లు నిర్వహించిన సమావేశాల్లో సిట్టింగ్‌లందరికీ టిక్కెట్లు ఇస్తామని కేసీఆర్ ప్రకటించారు. తాజాగా మారిన పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని మార్చుకున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో కొంత మందికి టికెట్ కష్టమే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### కొత్తముఖాలు

ఈసారి సిట్టింగ్‌ల మార్పు ఖాయమనే నియోజకవర్గాల జాబితాలో పూర్వ వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్, జనగామ, వరంగల్(తూర్పు)తో పాటు పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, మునుగోడు, కరీంనగర్ జిల్లాలోని వేములవాడ, రామగుండం, జగిత్యాల, కోరుట్ల, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్, బెల్లంపల్లి, ఖానాపూర్, ఖమ్మం జిల్లాలో వైరా, కొత్తగూడెం, ఇల్లెందు, పూర్వ మెదక్ జిల్లాలోని నర్సాపూర్, జహీరాబాద్ నియోజకవర్గాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని ఉప్పల్, ముషీరాబాద్, అంబర్‌పేటలోనూ కొత్త ముఖాలే రానున్నాయి.

### వీరికి అవకాశం తథ్యం

ఉమ్మడి మెదక్‌లోని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి స్థానంలో మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్‌లో కోవా లక్ష్మి, ఖానాపూర్‌లో కేటీఆర్ బాల్యమిత్రుడు భూక్యా జాన్సన్ నాయక్‌కు, వేములవాడలో చెన్నమనేని రమేష్ స్థానంలో చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు, వరంగల్ తూర్పు బరిలో నన్నపనేని నరేందర్ స్థానంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు, రామగుండంలో కోరుకంటి రవిచందర్‌కు బదులుగా సింగరేణి కార్మిక నేత లేదా మరో మహిళా నేత పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక ముషీరాబాద్, అంబర్‌పేటలో తెరపైకి ఎవరు రానున్నారనేది తేలాల్సి ఉంది.

### హరీష్‌రావు అనుచరుడికి టిక్కెట్

మెదక్ జిల్లాలోని జహీరాబాద్‌లో మాణిక్‌రావు స్థానంలో నరోత్తం లేదా ఎర్రోళ్ల శ్రీనివాస్ కు అవకాశం ఇవ్వనున్నారని 6లో

అమేథీలో అన్న..

# వారణాసి నుండి సోదరి

- అమేథీలో ఓటమిపాలైన రాహుల్ గాంధీ
- వచ్చే ఎన్నికల్లో మరోసారి పోటీచేస్తారని ప్రచారం
- వారణాసిలో పోటీపై ప్రియాంక గాంధీ ఆసక్తి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అగ్రనేత, వాయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర్ ప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గం అమేథీ నుంచి పోటీ చేస్తారా.? అంటే అవుననే సమాధానం వస్తోంది. తాజాగా, యూపీ పీసీసీ చీఫ్ అజయ్ రాయ్ దీనిపై స్పందించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథీ నుంచే పోటీ చేస్తారని ఆయన వెల్లడించారు. అమేథీ ప్రజల డిమాండ్ ఇదని, గత ఎన్నికల్లో తాము చేసిన పొరపాటుని సరిదిద్దుకుని ఈసారి ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నట్లు అజయ్ రాయ్ తెలిపారు. యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల్లోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అంతేకాదు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ కావాలనుకుంటే వారణాసి నుంచి పోటీ చేయొచ్చని ఆయన వ్యాఖ్యానించారు. వారణాసి రెండు పర్యాయాలు ప్రధాని నరేంద్ర మోదీపై అజయ్ రాయ్ పోటీచేసి 6లో

# లడఖ్‌లో ఘోర ప్రమాదం

## - 9 మంది ఆర్మీ జవాన్ల దుర్మరణం



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** లడఖ్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆర్మీ వాహనం లోయలో పడటంతో 9 మంది జవాన్లు అమరులయ్యారు. దక్షిణ లడఖ్‌లోని నియోమా జిల్లాలోని ఖేరి సమీపంలో శనివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. సమాచారం 6లో

# సీట్ల ఖరారులో జగన్ మార్క్ డెసిషన్స్

## - సిట్టింగుల్లో వారికి నో ఛాన్స్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వై నాట్ 175. ఇదే నినాదంతో సీఎం జగన్ ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. ప్రతిపక్షాలు పొత్తులతో తనను ఓడించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు కౌంటర్ వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా అభ్యర్థుల ఎంపిక విషయంలో వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల జాబితా పై కసరత్తు జరుగుతోంది. దసరా సమయంలో అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించేందుకు సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.


### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

అధికారం నిలబెట్టుకోవాలనేది ముఖ్యమంత్రి జగన్ టార్గెట్. ఇందుకోసం 2019 లో అధికారంలోకి వచ్చిన సమయం నుంచి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. తాను అమలు చేస్తున్న సంక్షేమం తిరిగి తనకు అధికారం దక్కేలా చేస్తుందనేది సీఎం విశ్వాసం. తాను మంచి చేసానని నమ్మితేనే తనకు అండగా నిలవాలని జగన్ 6లో

# సినిమా చూపించేది ప్రజలు

## - చూసేది బీఆర్ఎస్ నేతలు

### - కేటీఆర్‌కు ఈటల కౌంటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాబోయే ఎన్నికల్లో సినిమా చూపించేది ప్రజలని, సినిమా చూసేది మాత్రం బీఆర్ఎస్ పార్టీ నేతలని బీజేపీ నేత ఈటల రాజేందర్ మంత్రి కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇది ట్రైలర్ మాత్రమేనని ప్రతిపక్షాలకు అసలు సినిమా ముందు ఉందని స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఈటల ఈ విధంగా సమాధానం ఇచ్చారు. సినిమా అయినా, ట్రయల్ అయినా అది ప్రజలే చూపిస్తారని, నాయకులు కాదని 6లో

# యువగళంలో మరో మైలురాయి

- లోకేష్ యువగళం 2,500 కి.మీ పూర్తి
- మంగళగిరి నియోజకవర్గంలో లోకేశ్ యువగళం పునఃప్రారంభం
- తాడేపల్లిలో శిలాఫలకం ఆవిష్కరించిన లోకేశ్
- మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల ఇళ్లు నిర్మిస్తామని హామీ
- ఉమ్మడి కృష్ణా జిల్లాలో లోకేశ్ కు ఘనస్వాగతం




మంగళగిరి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర మరో మైలు రాయిని చేరుకుంది. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లిలో సీఎం జగన్ ఇంటి సమీపంలో లోకేష్ పాదయాత్ర 2500 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా లోకేశ్ శిలాఫలకం ఆవిష్కరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే, ఏం చేస్తుందనే హామీలతో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అసైన్డ్, కొండ, వాగు, అటవీ, రైల్వే, ఇతర భూముల్లో నివసిస్తున్న 6లో

# కాంగ్రెస్‌కు నాయకుల్లేరు, బీజేపీకి కేడర్ లేదు

## - హరీష్ రావు సెటైర్లు

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారన్న హరీశ్ రావు
- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలవి మేకపోతు గాంభీర్యమని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్, బీజేపీ నేతలది మేకపోతు గాంభీర్యం అని, వారికి ప్రజల్లో బలం లేదని ప్రజా మద్దతు ఉన్న పార్టీ బీఆర్ఎస్ అని మంత్రి హరీష్ రావు అన్నారు. కేవలం సోషల్ మీడియాలో, గాంధీ భవన్ లో, వాళ్ల పార్టీ ఆఫీసులో మాత్రమే కాంగ్రెస్, బీజేపీ నేతలకు బలం ఉందని సెటైర్లు వేశారు. మంత్రి హరీష్ రావు శనివారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి లీడర్లు లేరు బీజేపీకి క్యాడర్ లేదు, కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదన్నారు. మూడోసారి తాము విజయం 6లో

# ఏపీ పంచాయతీ ఎన్నికల్లో హోరాహోరీ

## - టీడీపీ, వైసీపీ మధ్య పోటాపోటీ - పలుచోట్ల ఘర్షణ వాతావరణం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో పంచాయతీ సర్పంచ్‌లు, వార్డు స్థానాలకు జరిగిన ఉపఎన్నికల ఫలితాలు వచ్చాయి. పార్టీలకు అతీతంగా జరిగిన ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ మద్దతుదారులు పోటీ పడ్డారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి తర్వాత చనిపోయిన వారి స్థానాలకు ఉపఎన్నికలు జరిగాయి. ఏపీలో 35 సర్పంచ్, 245 వార్డు సభ్యుల స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలు జరిగాయి. బాపట్ల జిల్లా పర్చూరు పావులూరు గ్రామ సర్పంచ్‌గా వైసీపీ మద్దతుదారు విజయం సాధించారు. పాడేరు నియోజకవర్గం సీలేరు, హిందూపురం నియోజకవర్గం చలివెందుల గ్రామ పంచాయతీ సర్పంచ్‌లుగా వైసీపీ మద్దతుదారులు 6లో

# పోస్ట్ పెడితే.. ఫలితం అనుభవించాల్సిందే

- సోషల్ మీడియాలో మాజీ ఎమ్మెల్యే వివాదాస్పద పోస్ట్
- మహిళా జర్నలిస్ట్‌లను కించపరిచినట్టు ఆరోపణలు
- కేసు కొట్టేయడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల తీవ్రత, రీచ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. దీని వల్ల ఎదురయ్యే పర్యవసానాలను ఎదుర్కొడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేసింది. 2018లో మహిళా జర్నలిస్టులను కించపరిచేలా నటుడు, తమిళనాడుకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీ శేఖర్ ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్టుపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ కేసును కొట్టివేయాలని కోరూతు ఆయన వేసిన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు జులై 14న తిరస్కరించింది. దీంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ పీకే మిశ్రాల ధర్మాసనం విచారణ చేపట్టి ఆయన అభ్యర్థనను తోసిపుచ్చింది. ఇదే సమయంలో సోషల్ మీడియా వినియోగదారులకు కీలక సూచనలు చేసింది. 'ఎవరైనా సోషల్ మీడియాను 6లో

# ఆయుష్మాన్ భారత్ ఓ అద్భుతం

- డబ్ల్యూహెచ్ఓ చీఫ్ ప్రశంసలు
- గాంధీనగర్‌లో జీ 20 ఆరోగ్య మంత్రుల సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన డబ్ల్యూహెచ్ఓ చీఫ్
- టెలీ-మెడిసిన్ విధానంపై టెడ్రోస్ ప్రశంసలు




గాంధీనగర్ (ప్రశ్న న్యూస్) భారత్‌లో అమలవుతోన్న ఆరోగ్య పథకాలు, వైద్య సేవలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసలు కురిపించింది. భారత్ అనుసరిస్తోన్న ఆరోగ్య విధానాలు బేషుగ్గా ఉన్నాయని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధ్నామ్ ఘ్యాబ్రియోసిస్ అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో శుక్రవారం జరిగిన జీ20 సదస్సు ఆరోగ్య శాఖ మంత్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ కొనియాడారు. సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి స్థాయిలో సదస్సును 6లో

## గృహలక్ష్మి దరఖాస్తుదారులను గుర్తిస్తున్న ఆర్ ఐ.రవి



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో డబుల్ బెడ్ రూమ్ లు ప్రతి ఒక్కరికి ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి గృహలక్ష్మి అని ఓ మంచి పథకం తీసుకొచ్చి స్వంతస్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి కొరకు దరఖాస్తులు ఆహ్వానించారు ఆ నేపథ్యంలో ఎవరు అర్హులు ఎవరు కాదో దరఖాస్తులను పరిశీలిస్తే తెలియని పరిస్థితి ఉంది కాబట్టి వర్షం పడుతున్న చత్రి పట్టుకొని నేరుగా దరఖాసుదారుల ఇంటికి వెళ్లి వాళ్లు నివాసముంటున్న స్థలానికి వెళ్లి విచారణ జరిపి అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు ఇలా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఆయన అన్నారు.

## గుడి నిర్మాణానికి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల విరాళం



**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి బి ఎల్ అర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1,00,000/- రూపాయల చెక్కును రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ శాసనసభ్యుడు పద్మారావు గౌడ్ చేతుల మీదుగా బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మా రావు గౌడ్ మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక, సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ,దామోదర్ గౌడ్, రాము ముదిరాజ్, భాస్కర్ యాదవ్, సాయి, విష్ణు గౌడ్, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలో71 మద్యం దుకాణాలకు 2636 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారి శ్రీధర్ తెలిపారు. జగిత్యాల్ సర్కిల్, ధర్మపురి, మెట్ పెల్లి లో, దరఖాస్తులు పెట్టుకున్నారని ఎక్సేంజ్ అధికారులు ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అత్యధికంగా జగిత్యాల సర్కిల్ లో దరఖాస్తులు వచ్చినాయి అని అధికారి శ్రీధర్ తెలిపారు. రెండవ ప్లేస్ లో ధర్మపురి, మెట్ పెల్లి సర్కిల్ ఉన్నాయని అధికారులు తెలిపారు. దీనివల్ల 52.76 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని దరఖాస్తు దారులకు ఈనెల 21వ తేదీన వీరుపాక్షి గార్డెన్ లో డ్రా ద్వారా షాపులను కేటాయిస్తామని తెలిపారు.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- చెరువులు వాగుల వద్దకు వెళ్లద్దు - జిల్లా ఎస్పీ భాస్కర్




**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** భారీ వర్షాలు దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించి నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ భాస్కర్ సూచించారు. టెలికాన్ఫెరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అప్రమత్తం చేశారు. రెడ్ అలర్ట్ వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయీ కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దు అని అన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు చెరువుల వద్ద వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు,కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదు అన్నారు.

## గంగపుత్రులకు అసెంబ్లీ, లోక్‌సభ

# టిక్కెట్లు ఇస్తే గెలిపించుకుంటాం

- మంత్రి పదవి, 3 ఎమ్మెల్యే టిక్కెట్లు, రాజ్యసభ, 3 కార్పోరేషన్ ఛైర్మన్లు
- 2 జడ్పీ ఛైర్మన్, 2 ఎమ్మెల్సీలు, పలు నామినేటెడ్ పోస్టులకు డిమాండ్
- వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు టిక్కెట్లు కేటాయించాలని పట్టు
- లేనిపక్షంలో మత్స్యకారుల ఓటు దెబ్బ చూపిస్తామని అల్టిమేటం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అత్యధిక శాతం ఉన్న గంగపుత్ర సామాజిక వర్గాన్ని రాజకీయాలకు దూరం చేస్తున్నారని ఆ కులస్థులు అంతర్మథనం చెందుతున్నారు. తరతరాలుగా చేపల వృత్తిలో కొనసాగతున్న తమ వృత్తిని ప్రభుత్వం కలుషితం చేసిందన్నారు. ఓట్లు, సీట్ల కోసం నిజాం కాలం నుంచి ఉమ్మడి ఏపీ వరకు శిస్తు కట్టి నిర్వహిస్తున్న సొసైటీల్లో అక్రమ సభ్యత్వాలు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత 10 ఏళ్లుగా ప్రభుత్వం గంగపుత్రులను తీవ్రంగా నిరాశపర్చిందన్నారు. కనీసం టీఎస్ ఫిషరీస్ ఫెడరేషన్ కోఆపరేటివ్ సోసైటీ పదవి కూడా ఎందుకు ఇవ్వలేదని నిలదీస్తున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గంగపుత్రులకు కనీసం 3 టిక్కెట్లు కేటాయించాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు తమకు బలం ఉన్నచోట బీఫామ్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, టిడిపి లాంటి ప్రధాన పార్టీలు గంగపుత్రులను తప్పనిసరిగా గుర్తించాలని కోరుతున్నారు. ప్రభుత్వంలో, అసెంబ్లీలో, కేబినెట్ లో గంగపుత్రులను భాగం చేయాలని పట్టుబడుతున్నారు.

**మహానగరంలో గంగపుత్రులదే కీలకపాత్ర :**

శతాబ్దాల క్రితం నిర్మితమైన ఆ నాటి భాగ్యనగరం నుంచి నేటి హైదరాబాద్ వరకు మహానగర పరిధిలో దాదాపు 8 నుంచి 10 లక్షల మంది గంగపుత్రులు ఉన్నారు. ఈ మేరకు తమకు సిటీలో రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. ప్రస్తుతం గంగపుత్ర నుంచి ముషీరాబాద్ ఎమ్మెల్యేగా సీనియర్ నేత ముఠా గోపాల్ మాత్రమే శాసన సభ్యుడిగా ఉన్నారని, ఆయనకు తోడుగా మరో 2-3 ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉండాలని ప్రధాన రాజకీయ పార్టీ అధ్యక్షులను కోరుతున్నారు.

**భాగ్యనగరంలో భాగ్యవంతులు గంగపుత్రులు :**

గ్రేటర్ పరిధిలో అంబర్ పేట, గోషామహల్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, ఉప్పల్, ఎల్బీ నగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, కార్వాన్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెగ్మెంట్లల్లో సాంప్రదాయ మత్స్యకారులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నట్లు తెలిపారు. గంగపుత్రుల మద్దతుతో ఓ పార్టీ గెలుపు, ఓటములు ప్రాభావితమవుతాయని స్పష్టం చేశారు. అధిక శాతం ఓటు బ్యాంక్ ఉన్న తమను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, తమను అభివృద్ధి చేయదల్చుకుంటే అది కేవలం రాజకీయ సాధికారత, విద్యా ఉద్యోగాల ద్వారానే సాధ్యమన్నారు.

**పొలిటికల్ మాస్టర్ కీ రావాల్సిందే :**

ప్రస్తుతం బీసీ-ఏ గ్రూపులో కొనసాగుతున్న గంగపుత్రులు, సాంప్రదాయ మత్స్యకారులు, బెస్త, గూండ్ల కులస్తులకు రాజకీయ సాధికారత లేదని గుర్తు చేశారు. తమ కులం నుంచి పలువురిని అసెంబ్లీకి పంపిస్తే విద్యాపరంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా సమస్యలు పరిష్కరించుకుని, అభివృద్ధిలో పయనించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# అధిష్టానం మెప్పు పెందేందుకే డబల్ బెడ్రూంల దీక్ష: కోంద్రోన్ పల్లి గిరిబాబు

- ప్రజల మీద ప్రేమ ఇప్పుడు పుట్టుకొచ్చిందా - మీ హయాంలో చేసిన అభివృద్ధి ఏమిటి
- ఎన్నికల సమయం దగ్గర పడడంతో డబల్ బెడ్ రూమ్ ల ఇండ్ల నాటకమా

**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో అధిష్టానం మెప్పు పొందేందుకు మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రామంతపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద 48 గంటల ధర్నా నాటకమని ప్రభుత్వం ఇచ్చే డబల్ బెడ్ రూమ్ లు ఎన్ వి ఎస్ ఎస్ ధర్నా చేస్తే ఇస్తారా?పేద ప్రజల కోసమా రాబోయే అసెంబ్లీ ఎన్నికల టికెట్టు కోసమా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కొంద్రాన్ పల్లి గిరిబాబు ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో బిజెపి తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం నుంచి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ను శాసనసభ్యులు గా ఎన్నుకున్న ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ఆయన చేసింది ఏమిటని ప్రశ్నించారు. పేదలకి పక్కా ఇల్లు డబల్ బెడ్ రూమ్ లు అని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గడిచిన తొమ్మిదేళ్ల నుంచి చెబుతున్నాడు, ప్రభాకర్ శాసనసభ్యులు గా పని చేశారు. ఉప్పల్ నియోజకవర్గానికి 2014 నుంచి డబల్ బెడ్ రూమ్ ల గురించి అయితేనేమి ఉప్పల్లో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా ఎందుకు మార్చలేదని ఉప్పల్ నియోజకవర్గంలో గవర్నమెంట్ కాలేజ్, మరియు నిరుపేదలకి ఉద్యోగ అవకాశాలు కానీ ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న పది డివిజన్లో ఎన్ని గవర్నమెంట్ స్కూల్లో కట్టిచ్చాడని ప్రశ్నించారు. ఎన్ని స్కూళ్లలో గ్రంథాలయాలు పెట్టించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు కానీ ఆయన గెలిచిన ఐదు సంవత్సరాలలో ఏం చేయకుండా గడిచిన నాలుగు సంవత్సరాల్లో ఎటువంటి నిరసన కార్యక్రమాలు చేయకుండా అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో డబల్ బెడ్ రూమ్ ల ఇండ్ల గురించి దరఖాస్తు చేసుకున్న పేద ప్రజలు గుర్తుకొచ్చారా?ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పైన చూపిస్తున్న ప్రేమని చూస్తుంటే చాలా విడ్డూరంగా ఉంది? ఎమ్మెల్యేగా గెలిచాక బిజెపి కార్యకర్తలకు న్యాయం చేశారా? ధర్నా నిరసన కార్యక్రమాలు చేస్తే పార్టీ కార్యకర్తలు రారని పేద ప్రజలతో కార్యక్రమాలు చేస్తున్న మీరు ఎవరికి ఏమి న్యాయం చేశారని ప్రశ్నించారు? తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ హోం శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ నాయకత్వంలో ఉప్పల్ లోని దేవేందర్ నగర్ కాలనీలో కట్టిన ఇల్లు నాచారంలో కట్టిన ఇల్లు, దమ్మైగూడ లోని ఆదర్శనగర్ లో ఇచ్చిన పట్టాలు ఇలా చెప్పకుండా పోతే పేదలకి ఇచ్చిన ఇల్లు పట్టాలు తెలుగుదేశం పార్టీ హయాం లోనే 2019లో తెలుగుదేశం పార్టీ నుంచి ఉప్పల్ నియోజకవర్గంలో పోటీ చేసిన వీరేందర్ గౌడ్ కి 70000 పై చిలుకు ఓట్లు పడడం చూస్తుంటే ఉప్పల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఉన్న ఓటు బ్యాంకు అలానే ఉంది అని ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసిందంటే తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కూడా అభివృద్ధి చేయకుండా కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడపాలని అందుకే రెండో సారి ఉప్పల్ నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలవలేదని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఉప్పల్ నియోజకవర్గంలో ఎగరవేస్తామని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు.



# కొత్తది వద్దు,పాతది ముద్దు : ఏఎంసీ ఎన్నికల్లో బద్రప్ప

- ఇరవై ఏళ్లలో ఈన్ పని అభివృద్ధి జరగలే.?
- వ్యవస్థను గౌరవిస్తా.కొత్తదనానికి,రాజీనామా.పాతదానిలో గెలుస్తాం.?
- తికమక లెక్క, దొరకదు పక్కా, అందుకే జరిగాం పక్కకి.
- ట్రైడర్స్ ని పట్టించుకొని అసోసియేషన్ ఉన్నలేక ఒక్కటే.?
- మార్కెట్లో మౌళిక వసతుల కల్పనలో అసోసియేషన్ ఫెయిల్.
- ఒక్క బాత్రూం వెయ్యి మంది.? "ఛీ ఛీ ఛీ ఇది మీకు తగునా .?
- అధికారులకు తొత్తుగా మారిన పెద్దలు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో కూరగాయల ధరలు దిగి వచ్చాయి అనుకుంటే , అసోసియేషన్ ఎన్నికలు జరగబోతున్నాయి విషయంతో మార్కెట్ ఒక్కసారిగా హీట్ ఎక్కింది. సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ 1978 లోరిజిస్ట్రేషన్ అయిన తర్వాత ఇప్పుడు ఎన్నికల్లో నువ్వా నేనా అంటూ బరిలో దిగారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సమయం దాటుతున్ననేపథ్యంలో పలువురు సభ్యులు కొత్త సోసియేషన్ ఏర్పాటు చేయడం అందరికీ తెలిసిందే, అయితే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసోసియేషన్ రాబోయే సోమవారం (21/8/23)నాడుసంబంధిత అధికారి జనరల్ రిజిస్టర్ (డిఆర్)తో నూతన అసోసియేషన్ ని రద్దు చేస్తూఆమోద ముద్ర తో పాత కమిటీలో అందజేసి,ఎన్నికల బరిలోమేము కూడా ఉంటామనిసికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ సభ్యులు బద్రప్ప తెలియజేశారు. చట్టాన్ని గౌరవించడం మా కర్తవ్యం, అలాగే వారు సూచించిన దారిలోనే మాప్రయాణం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి ఎలక్షన్ లో నిలబడే ఆలోచన లేనేలేదని వారు కల్పించిన అవకాశం అని బద్రప్ప ద్దేవా చేశారు. గతంలో నూతన అసోసియేషన్ కార్యాలయం అంటూ ఇద్దరు మంత్రులు చేత కొబ్బరికాయలు కొట్టించిన ఘనులు వారు,ఈ రోజు బోయిన్పల్లి మార్కెట్లో ట్రైడర్స్ దయనీయమైన పరిస్థితి ఏ వ్యక్తి రావద్దని ఆ భగవంతున్ని కొరుకుంటున్నానని ఆయన ఆవేశానికి గురి అయ్యారు. ప్రస్తుతం మార్కెట్లో రైతులు, ఖరిదారులు, గుమాస్తాలు, హమాలీలు,చివరకి మహిళలు వెళ్లాల్సిన మరుగుదొడ్లు విష యంలో కూడా అసోసియేషన్ వెనుక బడి ఉందంటే ఇంతకన్నా దౌర్భాగ్యం మీరేమైనా ఉందా అంటూ నిలదీశారు బద్రప్ప. సరే ఏదేమైనా మార్కెట్ మాకు దారి చూపిస్తుంది,అలాంటి వ్యవస్థలో మేము వేలు ఎత్తి చూపించుకునే స్థాయికి దిగజారమన్నారు . అలాగే సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్లు మనస్సు లో ఆలోచించుకోవాల్సిన విషయం ఏమిటంటే మనకంటూ ఆత్మగౌరవం ఉందా? ఇంకా ఎన్ని రోజులు ఈ అవమానాలు ? ఇప్పటికైనా గుర్తించి, వాస్తవాలు తెలుసుకొని పని చేసే వాళ్ల కు అవకాశం కల్పించాలని బద్రప్ప మరోసారి విజ్ఞప్తి చేశారు. ఏదేమైనాఅసోసియేషన్ ఎన్నికల బరిలోఉండడం వాస్తవమే, గెలుపు, ఓటమి సహజమే . సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్లకు(159)ఇదో మంచి అవకాశం దయచేసి ఈ అవకాశాన్ని వదులుకొకండి అవసరమైతే నిలదీయండి ఏ సమస్యలు అభ్యర్థుల దృష్టి కి తీసుకురాండి. చివరిగా మా కూటమిలోఅవసరమైన బలం ఉందని చెప్పకనే చెబుతున్నారు బద్రప్ప. ఈ కార్యక్రమంలో సిహె.హనుమంతురావు, శేఖర్ రెడ్డి ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆదాయం సరే.. భక్తుల భద్రత సంగతేంటీ...

సుమారు 1500 సంవత్సరాల క్రితం తిరుమలలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల ఆధ్యాత్మిక మనోభావాలకు నిలువుటద్దం అనడంలో ఎటువంటి సంశయం లేదు. ప్రతి రోజు ఎనభై వేల నుంచి లక్ష వరకు భక్తులు ఆపద మొక్కుల వారి దర్శన భాగ్యం కొరకు తిరుమలకు వస్తూ ఉంటారు. వారిలో ఇరవై వేల నుంచి ముప్పై వేల మంది వరకు అలిపిరి నడక మార్గంలో వస్తూ ఉండడం గమనార్హం. కనుక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, అలిపిరి నడక మార్గం యొక్క ప్రస్థానం, ప్రాముఖ్యత, పవిత్రతను పరిగణన లోకి తీసుకుని కంచె నిర్మాణం విషయంలో అటవీ శాఖ సానుకూలంగా స్పందించాల్సి ఉంది. భక్తులు, ప్రజల ప్రాణాల పట్ల అటవీ శాఖ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని గత కొద్ది కాలంగా ప్రజలు భావిస్తున్నారు. సోమవారం ఉదయం చిన్నారి లక్షిత మృతదేహం లభ్యమైన శ్రీ నరసింహ స్వామి దేవాలయం సమీపాన సోమవారం ఉదయం ఒక చిరుత బోనులో చిక్కింది. అదే సోమవారం రోజు రాత్రి వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణంలోని ఇంజనీరింగ్ కాలేజీ క్యాంపస్ లో చిరుత సంచరించి అక్కడి విద్యార్థులను భయబ్రాంతులకు గురి చేసింది. అదేవిధంగా గతంలో కూడా అటవీ ప్రాంతం దాటి జనావాసాలైన తిరుపతిలోని రుయా ఆసుపత్రి, స్విమ్స్, పద్మావతీ ఆసుపత్రి ప్రాంగణాలలో చిరుత సంచరించి కలకలం సృష్టించింది.తిరుమల నడకదారిలో ఆరేళ్ళ లక్షిత అనే చిన్నారిని చిరుత బలి తీసుకోవడం బాధాకరం. జూన్ 23వ తేదీ కౌశిక్ అనే అయిదు సంవత్సరాల బాలుడు చిరుత దాడిలో గాయపడ్డాడు. ఇలా వరుస ఘటనలతో కాలిబాటన శ్రీవారి దర్శనానికి వెళ్ళే భక్తులు బెంబేలెత్తుతున్నారు. భక్తులలో నెలకొన్న భయాందోళనలు తొలగించి వారిలో ధైర్యం నింపవలసిన బాధ్యత ఆలయ అధికారులపై ఉంది. అందులో భాగంగా టీటీడీ పాలకమండలి నూతన అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టీటీడీ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులతో ఇటీవల అత్యవసరంగా టీటీడీ హైలెవల్ కమిటీ సమావేశం నిర్వహించి భక్తుల భద్రతకు టీటీడీ అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం.ఆ నిర్ణయాలలో కాలినడకన తిరుమల వెళ్ళే ప్రతి భక్తునికి చేతి కర్ర ఇవ్వడం, అలిపిరి నుండి తిరుమల వరకు వన్య ప్రాణుల కదలికలు గుర్తించేందుకు అయిదు వందల కెమరా ట్రాప్లు, డ్రోన్‌ల ఏర్పాటు, కీలక ప్రాంతాలలో ఇరువైపులా ముప్పై అడుగుల వరకు ఫోకస్ లైట్ల ఏర్పాటు, అలిపిరి, గాలిగోపురం, ఏడవ మైలురాయి వద్ద సూచికలు, లఘు చిత్రాలు ప్రదర్శించి స్వీయ రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి భక్తులకు తెలియచేయడం, పన్నెండు సంవత్సరాల లోపు పిల్లలను ఉదయం అయిదు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల లోపు మాత్రమే నడక దారిలో శేషాచలవాసుని దర్శనానికి అనుమతించడం, ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలను అనుమతించడం, జంతువుల సంచార పర్యవేక్షణ కొరకు వైల్డ్ లైఫ్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి దానిలో 24 గంటలు వైద్యులను అందుబాటులో ఉంచడం , తర్ఫీదు పొందిన ఫారెస్ట్ సిబ్బందిని అడుగడుగునా భక్తుల భద్రత కొరకు నియమించడం, నడక మార్గంలో వ్యర్థ పదార్థాలు వేసే హోటళ్ళ, దూకాణాదారుల యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం వంటి చర్యలు తీసుకుంది. నడక దారిలో గుంపులు గుంపులుగా వెళ్ళమని మరియు సాదు జంతువులకు ఆహారపదార్థాలు పెట్టవద్దని భక్తులకు టీటీడీ సూచించింది.కేంద్ర ఆటవీశాఖాధికారుల సూచనలకు అనుగుణంగా నడక మార్గంలో కంచె ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని టీటీడీ నిర్ణయించింది. నడక దారిలో కంచె ఏర్పాటు చేయమని దశాబ్దాల తరబడి భక్తులు ప్రభుత్వాన్ని,టీటీడీ అధికారులను కోరుతున్నారు. ఆ ప్రదేశంలో కంచె నిర్మించాలంటే కేంద్ర అటవీశాఖ ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. భక్తుల భద్రతకు టీటీడీ ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో ! అటవీ శాఖ వారు కూడా వన్య ప్రాణుల ప్రాణాలు, భద్రతకు అంతే ప్రాముఖ్యత ఇస్తారు. ఈ పరిణామం వల్లే టీటీడీ అధికారులు, అటవీ శాఖా అధికారుల మధ్య సమన్వయం లోపించిందనే వార్తలు చాలా కాలంగా ప్రజలలో బలంగా ఉన్నాయి. పర్యవసానంగా భక్తుల భద్రతను గాలికి వదిలేశారనే అపవాదు టీటీడీ, ఫారెస్ట్ అధికారులు మూటగట్టుకోవడం శోచనీయం. అటవీ శాఖ సంపద, వన్య ప్రాణుల భద్రత విషయంలో అటవీశాఖ నియమాలు చాలా కఠినమైనవి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎంత కఠిన నియమాలు ఉన్నా అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులు వెలసిన తిరుమల, దాని పరిసర ప్రాంతాలను ప్రత్యేక ప్రాంతంగా పరిగణన లోకి తీసుకుని కంచె నిర్మించే విషయాన్ని ప్రత్యేక అంశంగా అటవీశాఖ చూడాలి.ఈ పరిణామాలు అన్నీ అటవీశాఖ వైఫల్యాన్ని బట్టబయలు చేశాయి.

పేలవమైన అటవీశాఖ పని తీరుపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి కలిగేటట్లు చేసింది. కనుక ఆటవీశాఖాధికారులు ఇప్పటికైనా మేల్కొని భక్తులు,ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించే చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి భక్తులు, ప్రజలలో నెలకొన్న భయాందోళనలు తొలగించాలి. అదే సమయంలో అటవీశాఖకు అన్ని విధాలా సహకారం అందించవలసిన బాధ్యత ఆర్థికంగా అన్ని విధాలుగా బలీయమైన స్థితిలో ఉన్న టీటీడీపై కూడా ఉందనేది నిర్వివాదాంశం. అదేవిధంగా భక్తులు కూడా చిన్న పాటి స్వీయ జాగ్రత్తలతో నడక మార్గంలో క్రూర మృగాల వలన ఎదురయ్యే ప్రమాదాల నుంచి పూర్తిగా బయట పడవచ్చు. భక్తులు ప్రతి ఒక్కరూ భయాన్ని వదిలి సంబంధిత అధికారుల సూచనలు తూచా తప్పక పాటిస్తూ భద్రతా సిబ్బందికి సహకరించాలి.

ఈ విపత్కర పరిస్థితి నుండి బయట పడేందుకు టీటీడీ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రజలు సమన్వయంతో ఒకరికొకరు సహకారం అందించు కోవాలి.తద్వారానే భక్తుల భద్రతకు భరోసా ఏర్పడుతుందని ఈ పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. కనుక సంబంధిత అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేసి భక్తుల భద్రతకు భరోసా కల్పిస్తారని ఆశిద్దాం

# ఆయుర్వేద ధూపంతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో


డాక్టర్ సుచిత చల్ల



త్రికటు, వేప, పసుపు, వస, వాము వీటిని సమభాగాలుగా తీసుకుని కలిపి పెట్టుకోవాలి. ప్రతిరోజు నేతితో కలిపి ఈ పొడిని ధూపంగా వేసుకుంటే ఎన్నో లాభాలు చేకూరుతాయని ఆరోగ్య వర్ధిని ఆసుపత్రి డాక్టర్ సుచిత చల్ల పేర్కొన్నారు.లాభాలు: గాలి శుభ్రపడుతుంది, శ్వాస కోశ సమస్యలు చాలా వరకు తగ్గుముఖం పడతాయి. జలుబు, ముక్కు దిబ్బడ, తల తిరగడం వంటి చాలా సమస్యలు తగ్గడంతో పాటు మానసిక ప్రశాంతత నెలకొంటుందని ఇంట్లో ఉన్న నెగిటివ్ ఎనర్జీ తొలిగిపోతుందన్నారు. అదేవిధంగా చిన్న చిన్న క్రిమి కీటకాలు బ్యాక్టీరియా చనిపోయి పరిశుభ్ర వాతావరణం నెలకొని మంచి ఆరోగ్యం వస్తుందన్నారు. ప్రతిరోజు ఈ ధూపం వేసుకోవడం వల్ల ఆయుర్వేద పరంగా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని డాక్టర్ సుచిత చల్ల తెలిపారు.

డాక్టర్ సుచిత చల్ల

**ఆరోగ్య వర్ధిని ఆసుపత్రి, అమీర్ పేట**

**ఫోన్ నెంబర్: 9121543152, 9704374465**

# ఆహారం... ఒంటబట్టించుకుందామా..!



ఎవరైనా ఉండాల్సిన దానికంటే మరీ పీలగా కనిపిస్తూ ఉంటే అడిగే ప్రశ్న ఒకటుంది. “ఏంటి బాగా తినడం లేదా” అని. ఒకవేళ బాగానే తింటున్నానే అనే జవాబు వస్తే... “మరి తిన్నది ఒంటబట్టడం లేదా... ఒకసారి చూపించుకోకపోయావా?” అని. మనం తిన్న ఆహారం సక్రమంగా జీర్ణమై... అది సరిగా ఒంటికి పడుతుంటే మనం చాలా ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క. కానీ తిన్నది అరగడం లేదా అన్న ప్రశ్న కొన్నిసార్లు నిందాపూర్వకంగా వినిపించవచ్చు. కానీ ఒంటికి పట్టడం లేదా అన్న ప్రశ్న మాత్రం సానుభూతితో వేసేదే. తిన్న ఆహారం ఒంటికి పట్టకపోతే తొలిదశల్లో ఒక చిన్న సమస్యే. కానీ అశ్రద్ధ చేస్తే అదో పెద్ద సమస్య అవుతుంది. దాంతో ఎన్నో ఇబ్బందులూ, ఇక్కట్లూ వస్తాయి. తిన్నది ఎలా ఒంటికి పడుతోంది మొదలుకొని ఒంటబట్టకపోతే వచ్చే సమస్యలూ వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కోసం ఈ కథనం.

మనం తీసుకున్న ఆహారం జీర్ణమయ్యాక... పేగుల నుంచి రక్తంలోకి వెళ్లి... అన్ని రకాల పోషకాలు, ఖనిజాలు, లవణాలు అన్ని కణాలకూ చేరతాయి. ఒకవేళ అలా చేరకపోవడాన్ని ఆ సమస్యను ‘మాల్‌అబ్జార్‌ప్షన్’ అంటారు.

**జీర్ణక్రియ విధానం...** మనం తీసుకున్న ఆహారం చక్కగా అరిగే ప్రక్రియనే జీర్ణక్రియ అంటారు. కానీ అలా జీర్ణం కాకపోతే రకరకాల అనారోగ్యాలు వస్తుంటాయి. ఆహారాన్ని నోట్లో పెట్టుకుని నమలడం మొదలుపెట్టినప్పుడే జీర్ణక్రియ మొదలవుతుంది. ఎందుకంటే... మన పళ్లతో నమలటం వల్ల ఆహారాన్ని మరింత చిన్న చిన్న భాగాలుగా మనందరమూ చేస్తుంటాం. ఈ ప్రక్రియలో జీర్ణక్రియకు నోట్లో ఊరే లాలాజలం తోడ్పడుతుంది. ఇందులోని (సెలైవాలోని) కొన్ని ఎంజైములు ఆహారాన్ని మరింత చిన్నచిన్న రేణువులుగా చేస్తాయి. పొట్ట లేదా ఉదరం ఒక మిక్సర్‌లాగ పనిచేసి, అక్కడ ఊరే హైడ్రోక్లోరిక్ ఆమ్లం సహాయంతో ఆహారమంతా బాగా కలిసిపోయేలా చేస్తుంది. నోటిలోనూ, కడుపులోనూ జరిగే జీర్ణక్రియ కొంత యాంత్రికంగా జరుగుతుంది. అంటే పళ్ల ద్వారా నమిలే ప్రక్రియ యాంత్రికప్రక్రియ అనుకోవచ్చు. ఆ తర్వాత మరికొంత రసాయనికంగా కూడా జరుగుతుంది. అంటే లాలాజలంలోని ఎంజైముల ప్రభావం వల్ల జరిగే క్రియలన్నమాట. అలా పాక్షికంగా జీర్ణమైన ఆహారం... మన అన్నవాహికలో చేరే సమయానికి ఇంకా ‘అబ్జార్‌ప్షన్’ ప్రక్రియ మొదలుకాదు. అక్కడ కొద్దిపాటి ఘనరూపంలో ఉన్న ఈ పదార్థం చిన్నపేగులలోకి ప్రవేశించగానే అక్కడ ఉండే ఎంజైములు, పాంక్రియాటిక్ ఎంజైములు, పైత్యరసం (బైల్‌జ్యూసెస్)... వీటన్నిటి కారణంగా ఆహారం మరింత చిన్నచిన్న రేణువులుగా మారి, రక్తంలోకి విలీన మయ్యే స్థితికి చేరుకుంటుంది. ఈ ప్రక్రియకు చక్కెర పదార్థాలు, అమైనో యాసిడ్లు, ఫ్యాటీ యాసిడ్లు కూడా సహాయపడతాయి. ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ నెమ్మదిగా చిన్న పేగుల మొదటి భాగం నుంచి ప్రారంభమై చిన్నపేగు చివరిభాగం వరకు కొనసాగుతుంది. ఈ ప్రక్రియలో బి 12 విటమిన్ తప్ప మిగతావన్నీ ‘ప్రాగ్జిమల్ చిన్నపేగు’ భాగంలో ఇంకుతాయి. చిన్నపేగు చివరి భాగమైన ‘ఇలియం’లో బైల్ సాల్ట్స్ ఇంకిపోతాయి. చిన్నపేగులో కోటానుకోట్ల సంఖ్యలో ఉండే ‘మైక్రోవిల్లీ’ అనే మన చితివేళ్లలా కనిపించే అత్యంత సన్నటి (మైక్రోస్కోపిక్) ప్రొజెక్షన్స్ ఉంటాయి. వీటిని చాపలా పరిస్తే చిన్నపేగు వైశాల్యం దాదాపు 500 చదరపు అడుగుల పైమాటే! కానీ అవన్నీ కేవలం అర చదరపు మీటరు ప్రాంతంలో కుదించుకుపోయి ఉంటాయి. చిన్నపేగు లోని మొదటి భాగాన్ని డియోడనమ్ అంటారు. చిన్నపేగులోని ఎక్కువ భాగాన్ని ఇది ఆక్రమించి ఉంటుంది. ఎంజైములు ఇక్కడే స్రవిస్తాయి. ఇక్కడే సుక్రోజ్, మాల్టేజ్, లాక్టేజ్ విడుదల అయ్యి ఆహారాన్ని చక్కెర రూపంలోకి మారుస్తాయి. చిన్నపేగుల్లో స్రవించే పెప్టిడేజ్ అనే ఎంజైమ్ ప్రోటీన్లు అమైనో యాసిడ్స్‌గా మారుస్తుంది. లైపేజ్ అనే ఎంజైమ్ కొవ్వు పదార్థాలను గ్లిజరాల్, ఫ్యాటీ యాసిడ్లుగా మారుస్తుంది. లాక్టోజ్ అనేది పాలల్లో ఉండే చక్కెరపదార్థం. లాక్టేజ్ అనే ఎంజైమే లేకపోతే మన జీర్ణప్రక్రియలో పాలు లేదా పాలపదార్థాలు అరగనే అరగవు. అలా చేసుకోలేకపోతే కడుపులో గ్యాస్ నిండినట్లయి కడుపు ఉబ్బరం వంటి భావన కలుగుతుంది. కడుపు నిండుగా ఉన్నట్లుగా, అనారోగ్యంగాను ఉన్న ఫీలింగ్ ఉంటుంది. లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ అనే సమస్య ఉన్నప్పుడు పాలు జీర్ణం కాకపోవడంతో ఇలాంటి సమస్యలు ఏర్పడతాయి. కొందరిలో విరేచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది. ఆహారం డియోడనమ్‌లోకి చేరగానే... కొన్ని హార్మోన్ల ప్రభావంతో బైల్ ఉత్తేజితం కావడం, పాంక్రియాటిక్ స్రావాలు స్రవించడం జరుగుతుంది. కాలేయం, పిత్తాశయాల నుంచి ‘బైల్’ స్రావం డియోడనమ్‌కు చేరి... అక్కడున్న కొవ్వుముద్దల పరిమాణాన్ని చిన్న చిన్న గోళాల సైజుకు మారుస్తుంది. చిన్నపేగులు ఆహారాన్ని పూర్తిగా ఇంకిపోయేలా చేసుకోవాలంటే... అది అత్యంత చిన్న రేణువులుగా ఉండితీరాలి. అలా జరగనప్పుడు దాన్ని అజీర్ణం / అజీర్తిగా పరిగణించవచ్చు. జీర్ణప్రక్రియ అనేది క్రమంగా ఒకదానితో మరొకటి ముడిపడిన అత్యంత సంక్లిష్ట ప్రక్రియ. అందుకే జీర్ణ వ్యవస్థ ఓ అతి పెద్ద వ్యవస్థగా చెప్పవచ్చు. ఆ వ్యవస్థలోగాని, జీర్ణప్రక్రియల వరసల్లోగాని ఇక్కడైనా తేడా వస్తే అది అజీర్ణానికి దారి తీసి, ఒంటికి పట్టని పరిస్థితులు ఏర్పడతాయి. అలా ఆబ్బార్‌ప్షన్ సమస్య వస్తుంది.

**పరీక్షలు:** కొన్ని రక్తపరీక్షలు, మల పరీక్ష, ఎండోస్కోపీ, రేడియలాజికల్ పరీక్షలతో ఆహారం ఇంకకుండా పోవడానికి గల కారణాలను తెలుసుకుని, దానికి అనుగుణంగా చికిత్సలు చేయాల్సి ఉంటుంది. **చికిత్స :** చికిత్సలో రకరకాల పోషకాలు (న్యూట్రియంట్స్, విటమిన్లు), ఖనిజ లవణాలు (మినరల్స్, ఎలక్ట్రోలైట్లు), ద్రవాలు (ఫ్లూయిడ్లు) చాలా అవసరం. అహారాన్ని ఇంకేలా చేసుకునే అబ్జార్‌ప్టివ్ సర్‌ఫేస్ (చిన్నపేగుల్లో నుంచి రక్తంలోకి ఆహారాన్ని శోషణ చేసే ఉపరితలం) దెబ్బ తిన్నా, అక్కడ సర్జరీ అవసరమయినా ఎక్కువ రోజుల పాటు చికిత్స అవసరమవుతుంది. అవసరాన్ని బట్టి పాంక్రియాటిక్ ఎంజైముల వంటి వాటిని నోటిద్వారా అందచేయాలి. కొన్ని సందర్భాలలో ఆహారనియమాలను ఖచ్చితంగా పాటింపజేయాల్సి రావచ్చు. సీలియాక్ వ్యాధి లేదా లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వస్తే కొన్ని రకాల ఆహారపదార్థాలను ఎప్పటికీ తీసుకోకూడదు. బ్యాక్టీరియా విచ్చలవిడిగా పెరిగి, ఇన్‌ఫెక్షన్ల వంటివి సర్వసాధారణంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల తగ్గుతాయి. వీటి వాడకం వల్ల క్రిములు పోతాయి. క్రోన్స్ లింఫోమా, టీబీ వంటి వాటికి తగు చికిత్స అందించాల్సి ఉంటుంది. ప్రోబయోటిక్స్ వాడటం ద్వారా పేగులలో జీర్ణక్రియకు ఉపయోగపడే మంచి బ్యాక్టీరియా వృద్ధిచెంది పరిస్థితి బాగా చక్కబడుతుంది. మాల్ ఆబ్బార్‌ప్షన్‌లో ఈ కింద పేర్కొన్న లక్షణాలు మనకు కనిపిస్తాయి. అవి... ˇనీళ్ల విరేచనాలు (డయేరియా)ˇకడుపు ఉబ్బరంగా ఉండటంˇకడుపు పట్టేసినట్టుగా ఉండటంˇబరువు తగ్గడంˇఆయా విటమిన్లు, ఖనిజ లవణాల ఏయే అనారోగ్యాలు కనిపించాలో అవి కనిపించడం (ఉదాహరణకు ఐరన్ అందకపోవడం వల్ల రక్తహీనత (అనీమియా) ఏర్పడటంˇచర్మం పాలిపోయినట్లుగా కనిపించడం ˇజింక్ వంటి పోషకాలు అందకపోవడం వల్ల జుట్టు ఊడిపోవడం ˇవిటమిన్%--%ఏ అందక రేచీకటి రావడంˇవిటమిన్ కె లోపం కారణంగా రక్తస్రావం ఆగకపోవడంˇక్యాల్షియమ్ లోపం వల్ల ఆస్టియోపోరోసిస్ˇతీవ్రమైన నీరసం, నిస్సత్తువ వంటి లక్షణాలు కనిపిస్తాయి. **కారణాలు :** ˇచిన్నపేగుల్లో ఏవైనా సమస్యలుంటే మాల్‌అబ్జార్‌ప్షన్ కు ప్రధానంగా అవి కారణం కావచ్చు. చిన్న పేగుల్లో సమస్య వల్ల... అంటే కొందరిలో జియార్డియా అనే ఏకకణ జీవులు లేదా మరికొన్ని రకాల క్రిములు పేగుల్లోకి చేరడం, హెచ్‌ఐవీ, టీబీ, విపుల్స్ డిసీజ్ వల్ల పేగుల్లోంచి ఆహారం సరిగా రక్తంలో కలవకపోవచ్చు. దాంతోపాటు ఒక్కోసారి పేగుల్లో ఉండే బ్యాక్టీరియా విపరీతంగా పెరగడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య రావచ్చు. ˇకొందరిలో తీవ్రమైన కాలేయ సమస్య ఉన్నప్పుడు, పేగుల్లోకి బైల్, పాంక్రియాటిక్ జ్యూస్ సరిగా ప్రవహించకపోవడం వల్ల కూడా ఆహారం సరిగా ఒంటపట్టకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో మట్టి రంగులో విరేచనం అవుతుంది. ఇది ఒకింత జిగటగా ఉంటుంది.

**ˇవిటమిన్- కె తగ్గితే అప్పుడప్పుడు విరేచనంలో రక్తం కూడా కనపడవచ్చు.**

ˇకొంతమందికి గోధుమ సరిపడదు. ఇలా గోధుమ వల్ల అలర్జీ రావడాన్ని గ్లుటెన్ ఇన్‌టాలరెన్స్ అంటారు. (దీనినే సీలియాక్ వ్యాధి అంటారు). మరికొందరికి ఆవుపాలు, సోయాపాలు పడకపోవచ్చు. అలాగే... ఫ్రక్టోజ్ ఇన్‌టాలరెన్స్, క్రోన్స్ వ్యాధి, రేడియేషన్ ఎంటెరైటిస్, లాక్టోజ్, సుక్రోజ్ లోపించడం. పేగులలో ఉండే ఫిస్టులా, చిన్నపేగులు అతిగా స్పందిస్తూ ఉండటం, డైవర్టిక్యులోసిస్, లింఫోమా, ఐపిఎస్ఐడి వంటి పేగు క్యాన్సర్లు, ఇసినోఫిలిక్ గ్యాస్ట్రోఎంటిరైటిస్, సిస్టమిక్ ఎమిలోయిడోసిస్ వంటివాటితో పాటు, డయాబెటిస్, హైపర్‌థైరాయిడిజమ్ వంటి జబ్బులు కూడా మాల్‌అబ్జార్‌ప్షన్‌కి కారణం కావచ్చు. ˇకొన్ని రకాల మందులు సరిపడకపోవడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య వస్తుంది.

# యాదాద్రి క్షేత్రం.. సొబగుల సోయగం

అద్భుత శిల్పకళా నైపుణ్యంతో యాదాద్రిలో పంచనారసింహ క్షేత్రం రూపుదిద్దుకుంటోంది. ఆధారశిల నుంచి రాజగోపురం వరకు నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మాణం అవుతున్న ఏకైక ఆలయంగా చరిత్రలో నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రధాన ఆలయ పనులన్నీ పూర్తి చేసుకున్న స్వయం భూక్షేత్రం.. త్వరలోనే భక్తులకు పునః దర్శనం కల్పించే దిశగా తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈ ఆలయం భక్తులకు పురాణ ప్రాశస్త్య శోభను కలిగించనుంది. కృష్ణశిలలతో ఇప్పటికే ఆలయాన్ని అంతా నిర్మించారు. ఆలయానికి నలు వైపులా భక్తులను ఆకర్షించే విధంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

**నలు దిక్కులా రాతి విగ్రహాలు :** లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రధానాలయాన్ని పురాణ ప్రాశస్త్యమైన రాతి శిలా సౌరభాలను అద్దుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అడుగడుగునా ఆధ్యాత్మిక చింతన కలిగే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగానే ప్రధానాలయ మండపానికి నలుదిక్కులా విమానాలు, ప్రాకార మండపాలపై దేవదేవుడు నృసింహుడి ఇష్టవాహనమైన గరుత్మంతుడి విగ్రహాలను, ఆ విగ్రహాలకు ఇరువైపులా సింహం, శంకుచక్ర నామాలు ఏర్పాటు చేశారు. రెండున్నర అడుగుల ఎత్తుతో గరుత్మంతుడి విగ్రహాలు, ఒకటిన్నర అడుగు ఎత్తుతో సింహపు విగ్రహాలు, శంకు, చక్ర, తిరునామాలను అమర్చారు.

**లోపలి సాలహారాల్లో విగ్రహాల బిగింపు** ప్రధాన ఆలయ మొదటి ప్రాకారంలోని సాలహారాల్లో శ్రీత్రిదండి చినజీయర్ స్వామి సలహాలు, సూచనలతో దేవతా మూర్తుల విగ్రహాలను బిగించే ప్రక్రియను ఇటీవల పూర్తి చేశారు. ప్రధాన ఆలయం మొదటి ప్రాకారంలో సాలహారాల్లో 93 విగ్రహాలను బిగించారు. ఇందులో ప్రధానంగా దశవతారాలు, అష్టలక్ష్మి, నృసింహస్వామి, ఆళ్వారులు, నారాయణమూర్తి వంటి విగ్రహాలను అమర్చారు. ఈ అంతర్, బాహ్య ప్రాకార మండపాల పైభాగంలోని సాలహారాల్లో విగ్రహాలను బిగించాల్సి ఉంది. సుమారు 150 విగ్రహాలు ప్రస్తుతం ఆళ్లగడ్డలో తయారు అవుతున్నాయి. వీటిని ఆలయ ప్రారంభం వరకు బిగించనున్నారు.

**రాజగోపురాల ముందు..** ఆలయానికి నలు దిశలుగా పంచ, సప్త తల రాజగోపురాలను నిర్మించారు. ఈ రాజగోపురాలకు ముందు భాగంలో ప్రత్యేక ఆకర్షణీయంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. తూర్పు, పడమర రాజగోపురాల ముందు భారీ ఏనుగులు, ఉత్తర, దక్షిణ రాజగోపురాల ముందు భాగాల్లో రాతితో చెక్కిన భారీ సింహం విగ్రహాలను అమర్చారు. తూర్పు రాజగోపురం నుంచి భక్తులు ఆలయంలోకి ప్రవేశించి పడమటి రాజగోపురం నుంచి బయటికి వచ్చే సమయంలో ఈ భారీ ఎనుగు విగ్రహాలు కనువిందు చేయనున్నాయి.

ఇక ఆలయానికి దక్షిణ, ఉత్తర రాజగోపురాల దిక్కుల్లో పర్యటించే సమయంలో సింహం విగ్రహాలు భక్తులను ఆధ్యాత్మిక పారావశ్యంలోకి ముంచెత్తనున్నాయి.

# టీపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పిసిసి సభ్యులు సుప్రభాత రావు,

**- సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నిజాంపేట మండలం నార్లాపూర్ యువకులు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )నేడు రామాయంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సుమారు 20 మంది యువకులు పిసిసి సభ్యులు సుప్రభాత్ రావు,పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరందరికీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించి వచ్చే వంద రోజులు కష్టపడి పని చేయాలని మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని యువకులను కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, రామాయంపేట పట్టణ మాజీ అధ్యక్షులు డాకిస్వామి, కాంగ్రెస్ పార్టీ రామాయంపేట పట్టణ వైస్ ప్రెసిడెంట్ అల్లాడి వెంకటేష్, రామాయంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాకి నాగేందర్, నార్లాపూర్ గ్రామానికి చెందిన సాయి కుమార్ రెడ్డి రాకేష్ యాదవ్ కరుణాకర్ రోహిత్ నిఖిల్ రాజేష్ భూపాల్ రోషన్ హరీష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి సమక్షంలో బి. ఆర్. ఎస్ లో చేరిన మాజీ కౌన్సిలర్, మాజీ జడ్పీటీసీ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ చంద్రకళ రవి యాదవ్ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నుంచి బిఆర్ ఎస్ లో చేరారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గౌరవ హరీష్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మెదక్ మండలం మాజీ జడ్పీటీసీ కిషన్ గౌడ్ బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ యం.లావణ్య రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మెదక్ పట్టణ, మెదక్, హవేళిఘనాపూర్ మండలాల , పార్టీ అధ్యక్షులు యం.గంగాధర్, యం. అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సాప సాయిలు, నాయకులు లింగారెడ్డి, రవీందర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ జూకస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఫోటోగ్రఫీ డే నిర్వహించారు. అనంతరం కౌడిపల్లి మండలం ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు నయీమ్ , ఉపాధ్యక్షుడు ఆదిత్య ఆధ్వర్యంలో కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ ప్రాథమిక పాఠశాలలో నీ 70 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఫోటోలు తీయటం ఒక కలగా మార్చుకోవడంతోపాటు మనిషికి నచ్చే విధంగా ఫోటోలు చిత్రీకరించటం మరో కలగా భావించాలని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యున్నత స్థానం ఫోటో గ్రాఫర్కు ఉందన్నారు. అనంతరం కౌడిపల్లి మండల ఫోటోగ్రాఫర్ల యూనియన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ సంతోష్ గుప్తా, ప్రచార కార్యదర్శి విజయ్, భూపాల్, వెంకట్, హలీం, నరేష్, శేఖర్, ఉన్నారు,

# రైతులకు మేలు చేసేందుకే రుణ మాఫీ

**- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని (ప్రశ్న న్యూస్ )** రైతులకు మేలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ ప్రకటించి అమలు చేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శనివారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంథని సింగిలి విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సంఘం యందు 11 డిసెంబర్2018 వరకు 826మంది రైతులకు గాను లక్ష రూపాయల లోపు రూ. 4 కోట్ల 87లక్షల 74వేల 088 జాబితాను ఉన్నతాధికారులకు నివేదించగా ఇప్పటి వరకు మన సంఘమునకు 408మందికి గానూ రూ.1 కోటి 99లక్షల 31వేల 369 రుణ మాఫీ డబ్బులు రైతుల యొక్క రుణ ఖాతాలకు జమ అయ్యాయని తెలిపారు. సంఘమునకు ఇంకా లక్ష రూపాయల లోపు 418 మందికి గానూ రూ.2 కోట్ల 88లక్షల 42వేల 719 డబ్బులు రైతుల ఖాతాలకు జమ కావాల్సి ఉన్నదని పేర్కొన్నారు. రైతులు తమను తాము నిలదొక్కుకునేలా రైతులకు ఋణమాఫీ, రైతు భీమా, రైతు బంధు, సకాలం లో రైతులకు ఎరువులు, విత్తనాలు అందిస్తున్నారని అన్నారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ లకు ఈ సందర్భంగా సంఘ చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, మాచీడి రాజుగౌడ్, ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు,గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతి నగర్‌లో ప్రముఖ సినీ నటులు మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా నిజాంపేట్ చిరంజీవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని శనివారం ఎమ్మెల్యే కె పి వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్న నిర్వహించిన చిరంజీవి యూత్ సభ్యులకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేయడం ప్రాణ దానం చేసినట్లే అని, రక్త దానం చేయడం వల్ల ఆపదలో వున్నవారిని ఆదుకోవడంమే కాకుండా దాతల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని, అందుకని ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒక్కసారి రక్త దానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్.ఎం.సీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, డివిజన్‌ల పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, చిరంజీవి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవేంద్ర ప్రసాద్, భాస్కర్ రావు, వెంకట్ రావు, రాంబాబు, ఆకుల చంటి, పి. పవన్, చిన్న, వీరబాబు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లాండ్రి మామ షాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మస్జీద్ బండ విలేజ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "లాండ్రి మామ" షాప్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి లాండ్రి షాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్, అనంతరం నిర్వాహకులు



కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలిపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గం ఎంచుకొని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, మేడ్చల్ శ్రీనివాస్, మేడ్చల్ మల్లేష్, మేడ్చల్ రామ కృష్ణ, మేడ్చల్ కిరణ్, మేడ్చల్ మధు, వార్డు మెంబర్ రాము, మేడ్చల్ విజయ్, మేడ్చల్ స్వామి, మేడ్చల్ వినోద్ కుమార్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భారత రంగస్థలి అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్ గురు వర్యులు కుమారి కొక విజయలక్ష్మి, శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. వినాయక కౌతం, మహా గణపతిమ్, బ్రహ్మాంజలి, జయతు జయతు భారతం దేశభక్తి గీతం, విన్నపాలు వినవలె,, రామాయణ శబ్దం, కంజదళాయతాక్షి, బృందావన నిలయే, దశావతార శబ్దం, తరంగం-కృష్ణం కలయ సఖి తేజస్విని, ప్రణవిలత, లాస్య, సిరి, అక్షయ, నేహా సాయి, దామిని, ప్రదర్శించారు. సుందరం అంశాలను ప్రదర్శించారు. డాక్టర్ ఎబికె ప్రసాద్,ప్రముఖ పాత్రికేయులు డాక్టర్ కోణార్క్ సక్సేనా, ప్రొఫెసర్ యూనివర్సిటీ అఫ్ న్యూ సౌత్ వేల్స్, డాక్టర్ నర్సయ్య, అధ్యక్షులు భారత రంగస్థలి విచ్చేసి కళాకారులను ఆశీర్వదించారు.

# ఘనంగా బహుజన సామ్రాట్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శనివారం మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన సామ్రాట్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌడ బంధువులు, బిజెపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

**- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి లోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, గౌడ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నాటి పాలకుల అరాచకాలను అణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బండి రమేష్ అన్నారు. మహనీయులు ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి పాలకుల అరాచకాలను అణిచివేసి అణగారిన వర్గాల పేదల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. అన్నివర్గాల వారు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని, ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతిఒక్కరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున శర్మ,జి సంగారెడ్డి, నర్సింగరావు, శేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, టీ బాలరాజ్, అరుణ, పద్మ మోహిని, అంజద్ అమ్ము, సత్య రెడ్డి, సాయన్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

# గోదాము, షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో నాబార్డ్, పాక్స్ నిధులతో నిర్మించిన గోదాంను,షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ ఎల్.రమణ ,జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ,తెస్కాబ్ చైర్మెన్ కొండూరు రవీందర్ రావు ,అనంతరం పాక్స్ చైర్మన్ సందీప్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పై రూపొందించిన పాటను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మెన్లు,సర్పంచ్లు,ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ని సన్మానించిన సునీల్ రెడ్డి



**మంథని (ప్రశ్న న్యూస్ )** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులై కరీంనగర్ కు వచ్చిన ఎంపీ బండి సంజయ్ ఆయన స్వగృహంలో కలసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు . సునీల్ రెడ్డి వెంట కాటారం మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్ర ప్రసాద్, యువ నాయకులు కురుమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి రాజీనామా

**పరిగి** బిజెపి పార్టీకి భారీ షాక్ ని ఇచ్చాడు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. పరిగి నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన నిరుపేదలకు, మృతి చెందిన కుటుంబాలకు తన ట్రస్టు ద్వారా ఆదుకొని నియోజకవర్గంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నాడు. గత కొన్ని నెలల క్రితం బండి సంజయ్ అధ్యక్షతన బిజెపి పార్టీలో చేరి పార్టీ విధి విధానాలకు కట్టుబడి నియోజకవర్గంలో పర్యటించారు. పార్టీలో చేరిన తర్వాత తనకు సరైన గౌరవం ఇవ్వకపోవడంతో బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. మొన్న వికారాబాద్ లో ఏ.చంద్రశేఖర్ రాజీనామా చేయగా ఈరోజు శరత్ కుమార్ రెడ్డి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపించినట్లు రాజీనామా పత్రాన్ని కిషన్ రెడ్డి అంగీకరించాలని తెలిపారు. బిజెపి పార్టీలో సరైన గౌరవం దక్కడం లేదని లోకల్ క్యాండెట్ కు గౌరవం ఇవ్వకుండా నాన్ లోకల్ క్యాండేట్ కు గౌరవం ఇస్తున్నందుకు తమ కార్యకర్తలతో చర్చించి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా శరత్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 24న చేవెళ్లలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.

## నిరుద్యోగ భృతి చెల్లించాలి

**సైదాబాద్** తెలంగాణలోని నిరుద్యోగులకు ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని బీజేపీ యువమోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు భాగ్యనగర్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు శివచంద్రగిరి, నేషనల్ కోఆర్డినేషన్ సభ్యుడు దినేష్ యువమోర్చా నాయకులతో కలిసి సైదాబాద్ డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టోలో నిరుద్యోగ భృతి ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించి 56 నెలలు అయినా ఇప్పటివరకు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వాన్నీ గద్దె దించేవరకు యువమోర్చా పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో జగన్, భారత్,ఈశ్వర్,శివ, హరి పాల్గొన్నారు..

## కడియంకు వ్యతిరేకంగా నినాదాలు

**హనుమకొండ** గోకుడు గీకుడు బంద్ అన్న కడియం వ్యాఖ్యలకు నిరసనగా వేలేరు మండల కేంద్రంలో రాజయ్య వర్గీయులు ర్యాలీ నిర్వహించారు. కడియం దిష్టిబొమ్మ దగ్ధానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కడియం వద్దు రాజయ్య ముద్దు అంటూ నినాదాలు చేసారు. బైన్ లోడు వద్దురా మాదిగోడు ముద్దురా అంటూ స్లొగన్స్ ఇచ్చారు.

## తిరుమలలో శాశ్వతంగా కంచే ఏర్పాటు కు ఆలోచన

**తిరుపతి** చిరుత పులి దాడి పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. చిరుత దాడులు జరగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నాం. ఇటీవల చిరుత దాడిలో మృతి చెందిన చిన్నారి కు ప్రభుత్వం తరపున 5 లక్షలు ఎక్స్ గ్రేసియ అందించాం. జరిగిన ఘటన చాలా బాధాకరం. ఇప్పటి వరకు దొరికిన రెండు చిరుతలు జూ పార్క్ లోనే ఉంచుతామని అన్నారు. శాశ్వత ప్రాతపదికన కంచే ఏర్పాటు చేసే దిశగా టిటిడి, అటవీ శాఖ ఆలోచన చేస్తోంది. టిటిడి పరిధిలోని అటవీప్రాంతం లో సంఘటన జరిగింది. ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో టిటిడి కు సహకరిస్తాం. ఎక్కడా కూడా సిబ్బంది కొరత లేదు. అవసరమైన మేరకు సిబ్బందిని అందుబాటులో ఉంచుతాం. టిటిడి దేవస్థానం నివేదిక వచ్చిన తర్వాత తదుపరి కార్యాచరణ ఉంటుందని అన్నారు.

## బాలల సంరక్షణను ప్రధాన సామాజిక బాధ్యత

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరి ధర్**

**విశాఖపట్నం** బాలల సంరక్షణను ప్రధాన సామాజిక బాధ్యతగా తీసుకుంటే భవి ష్యత్ తరాలు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవాసదన్లో బాలల సంరక్ష ణ- వివిధ చట్టాలు అంశంపై జిల్లా స్థా యి కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ బాలల్లో నేరాల నివారణ, నిర్బంధానికి ప్రత్యా మ్నాయాలు, పునరావాసం, న్యాయ పరమైన విచారణ, తదితర అంశా లను వివరించారు. మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ బాలల సంరక్షణకు నిర్దేశించిన చట్టాలను సంబంధిత అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.

# తిరుమల నడక దారిలో పోలీసుల అప్రమత్తం

**– పిల్లల చేతులకు ట్యాగులు**

**తిరుమల** తిరుమలలో చిరుత సం చారంతో నడకదారిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. 7వ మైలు వద్ద చిన్న పిల్లల చేతికి పోలీసులు సిబ్బంది ట్యాగ్ చేస్తున్నారు. తల్లిదండ్రుల నుంచి పిల్లలు తప్పి పోతే కనిపెట్టేందు కు ట్యాగ్లు ఏర్పాటు చేశారు.

ట్యాగ్ పై పేరు, తల్లిదండ్రుల వివరాలు, పోలీ స్ టోల్ ఫ్రీనంబర్ ఉంటుందన్నారు. తిరుమల నడకదారిలో 15 ఏళ్లలోపు పిల్లలకు అనుమతిపై ఆంక్షలు విధిం చారు. మధ్యాహ్నం రెండు తరువాత 15 ఏళ్లలోపు పిల్లలకు అనుమతి నిలి పివేశారు. చిరుతల సంచారం దృష్టా పిల్లలకు అనుమతిపై టిటిడి ఆంక్షలు విధించింది.

# కబ్జాకు గురయిన సర్కార్ భూమి

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా స్థానిక మిర్యాల కాలనీలో జీవీఎంసీ కి సంబంధించివ్ టౌన్ సర్వే నెంబర్ 348 లో 11 సెంట్లు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ విమర్శించారు. దీనిపై జీవీఎంసీ ఏసీపీకి బుద్ధ నాగ జగదీష్ మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఆయనకు వినతిపత్రం అందజేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి సోమవారానికి పూర్తి ఆధారాలు చూపిస్తామని తెలిపారు. ఈ స్థలంపై లోక దళ్ తు లో కూడా కేసు నమోదు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరే సతీష్, బోడి వెంకట్రావు ,కుప్పిలి జగన్మోహన్ , ఆళ్ల రామచందర్రావు, గుడాల సత్యనారాయణ, కోట్ని రామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంపు పేపర్ల కొరత

**– అక్కడే లేఖర్ల వద్ద బ్లాక్లో విక్రయం**

**– ఈ-కౌంటర్లోనూ అధిక ధరల పట్ల వినియోగదారుల ఆగ్రహం**

**కాకినాడ** కాకినాడలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆర్థిక లావాదేవీలకు వినియోగించే స్టాంపు పేపర్లకు కొరత ఏర్పడింది. ఆర్థిక లావాదేవీలకు అవసరమైన స్టాంపు పేపర్ల నిమిత్తం వినియోగదారులు కార్యాలయానికి వెళితే లేవని 50, వంద రూపాయలు స్టాంపు పేపర్లు రావడం లేదని సిబ్బంది సమాధానం ఇస్తున్నారు. 10, 20 రూపాయల స్టాంపులను తీసుకోవాలంటూ వారు సలహాలు ఇస్తున్నారు. అలాగే అక్కడే తిష్ట వేసిన ప్రైవేట్ లేఖరులు స్టాంపు పేపర్లపై 20 నుంచి 30 రూపాయలు అధికంగా వసూలు చేయడమే కాకుండా వారివద్ద పుష్కలంగా అవసరమైన స్టాంప్ పేపర్లు లభిస్తున్నాయి.

జిల్లా రిజిస్టర్ కార్యాలయంలోనే ఈ-పేపర్ల పేరిట ఒక ప్రత్యేక ప్రైవేట్ కౌంటర్ను ఏర్పాటు చేశారు. అక్కడ కూడా 100 రూపాయల స్టాంప్ పేపర్కు అదనంగా 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇలా ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ- స్టాంప్ పేపర్ కౌంటర్లో కూడా అధికంగా వసూలు చేయడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులకు అందించకుండా కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ అక్రమార్కులకు ప్రోత్సహించేందుకు స్టాంప్ పేపర్లను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పైగా జిల్లా రిజిస్టర్ కార్యాలయంలోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ- కౌంటర్లోనే మరో 20 నుంచి 30 రూపాయలు వరకు అదనంగా వసూలు చేయడం ఏమిటంటూ వారు ప్రశ్నిస్తున్నారు. అవసరమైన స్టాంపు పేపర్లను అందివ్వాలని అక్కడ అక్రమార్కులకు, బ్లాక్

## చికిత్స కోసం వచ్చిన యువకుడిపై కానిస్టేబుల్ దాడి

**కరీంనగర్** కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన రోగిని ఔట్ పోస్టు కానిస్టేబుల్ లాఠీతో కొట్టడం వివాదానికి దారి తీసింది. సతీష్ అనే వ్యక్తి ఇంట్లో గొడవ జరగడంతో అతని కుటుంబ సభ్యులు 100కు డయల్ చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని గాయాలతో ఉన్న అతన్ని ఆసుపత్రికి తరలించారు. చికిత్స తీసుకుంటున్న క్రమంలో కానిస్టేబుల్ సత్యనారాయణ, సతీష్ గొడవపడగా లాఠీతో కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

ఏలూరుపశ్చిమగోదావరి జిల్లా అన్యోన్యంగా కలిసుండాల్సిన భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు ప్రాణాలు తీసే వరకు వెళ్తున్నాయి. కడదాకా తోడుండాల్సిన భర్తే ఆమె పాలిట యమపాశంగా మారాడు. గొడవలు ఉంటే సామరస్యంగా మాట్లాడుకోవాల్సింది పోయి ఏకంగా ప్రాణాలు తీసేందుకు వెనకాడలేదు ఆ భర్త. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో దారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భర్తే భార్యను అత్యంత దారుణంగా హత్య చేశాడు. భార్యను చాకుతో పొడిచి చంపేశాడు. ఆకివీడుకు చెందిన సంధ్యారాణి, రాంబాబు భార్యభర్తలు. అయితే వీరివురి మధ్య గత కొంతకాలంగా విభేదాలు చోటు చేసుకున్నాయి. భార్యాభర్తలు ఇరువురూ తరచూ గొడవ పడ్డారు. ఈ క్రమంలో భార్యపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న భర్త ఏకంగా ఆమె ప్రాణాలు తీయాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడవుగా గుడికి బండిపై వెళ్తున్న భార్య సంధ్యారాణిని భర్త రాంబాబు వెనుక నుంచి వచ్చి చాకుతో పొడిచాడు. ఆమెపై విచక్షణారహితంగా దాడి చేయడంతో సంధ్యారాణి అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం భర్త రాంబాబు అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న భర్త కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. కన్నబిడ్డ ఇంత దారుణంగా హత్యకు గురవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# హంద్రీ బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించాలి..



**కర్నూలు** బుధవారపేట హంద్రీ బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శనివారం ఆ ప్రాంతాన్ని టిడిపి నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఇంటింటి వద్ద సేకరిస్తున్న చెత్తను హంద్రీ బ్రిడ్జికి ఇరువైపులా వేస్తున్నారని అయితే ఇక్కడి నుంచి మాత్రం తీసుకెళ్లడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అరకొరగా చెత్తను తీసుకెళ్తుండటంతో హంద్రీలో పూడిక పేరుకుపోయిందన్నారు. తద్వారా హంద్రీ ఎత్తు పెరిగిందన్నారు. దీని వల్ల హంద్రీకి నీరు వస్తే ఈ ప్రాంతాల్లోకి వరద వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ చెత్త వల్ల ప్రజలు కంపు వాసనతో అంటు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. వీధుల్లో చెత్త బాక్సులు పెట్టకపోవడం వల్ల ప్రజలు కాల్వల్లోనే చెత్తను వేస్తున్నారన్నారు. దీంతో కాల్వల్లో నీరు వెళ్లక చెత్తతో నిండిపోయిందన్నారు. అందుకే మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే ఈ ప్రాంతాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. హంద్రీలో చెత్త పేరుకుపోవడం వల్ల అంటు వ్యాధులతో పాటు వరద వచ్చినపుడు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని టిజి భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పరమేష్, షేక్ జకియా అక్సారి, టిడిపి నేతలు, నౌషద్, అబ్బాస్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వైసిపి కే పట్టం కట్టిన గ్రామ ప్రజలు

**– బదినేహాల్ లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**– పగడ్బందీగా నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలు**

**– ఎస్ ఐ అధ్వర్యంలో భారీగా కట్టుదిట్టమైన భద్రతలు**

**కౌతాళం** మళ్లీ సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టిన గ్రామ ప్రజలు మాల పెద్ద నరసప్ప మంచం గుర్తుకే ఓటు వేసి గెలిపించారు. వివరాలకు వెళితే బదినేహాళ్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత్ ముగిశాయి. 3177 ఓటర్లు ఉండగా అందులో 2128 ఓటర్ల పోలింగ్ వేశారు. ఇందులో పురుషులు 1067మరియు మహిళలు 1061 ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం కౌంటింగ్లో భాగంగా వైసిపి మంచం గుర్తుకు 387 మెజార్టీతో గ్రామ ప్రజలు గెలిపించారు. వైసిపి అభ్యర్థికి 1186 టీడీపీ అభ్యర్థి కి 799 ఓట్లు పోల్ అయ్యాయి. బదినేహాల్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల ఓటింగ్ శనివారం కట్టుదిట్టమైన ఏర్పాట్ల ను నిర్వహించారు. ఎస్సై నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో డీసీపీ సీతారాం, ఐదు మంది ఎస్ఐలు , 60 మంది పోలీసు సిబ్బంది మూడు చెక్పోస్టులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు భారీ బందోబస్తు కట్టుదిట్టమైన భద్రత నిర్వహించారు. బదినేహాల్ పంచాయితీ ఉప ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇరు పార్టీలు విజయం కోసం కృషి చేశాయి. వైసిపి నాయకులు నగేష్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, రవీంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాయకుల నాడి ఎలాంటిదో అందరికీ తెలుసునని అందుకే వైసిపికి సర్పంచ్ కే పట్టం కట్టారని ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి పక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన గెలవడం అసాధ్యమని తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణలో ఎంపీడీవో సుబ్బరాజు సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ సెక్రెటరీ యోగేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో నేల సారవంతం



**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం. లో ప్రకృతి వ్యవసాయంతో నేల సారవంతమవుతుందని ప్రకృతి వ్యవసాయం జోనల్ కో ఆర్డినేటర్ గద్దె వెంకటరత్నం సూచించారు. మండలంలోని రామన్నగూడెంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సర్పంచి చింతా వెంకట్రావు అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిధి వెంకటరత్నం మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగు మందులను అవసరానికి మించి వినియోగించడం వల్ల భూమి సహజత్వాన్ని కోల్పోయి నిస్సారంగా మారుతుందని తెలిపారు. పంటలకు మేలు చేసే ప్రకృతి వ్యసాయం రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని చెప్పారు. ఈ సాంప్రదాయిక సేద్యం ద్వారా పెట్టుబడి ఖర్చులను చాలా వరకు తగ్గించుకోవటంతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన పంటలను పండించుకోవచ్చని తెలిపారు. పంటలను ఆశించే చీడపీడల నివారణకు జీవామృతం, బీజామృతం వంటి ద్రావనాలు ఎంతో దోహదపడతాయని, రైతులు వీటిని సొంతంగానే తయారుచేసుకోవచ్చని వివరించారు. అనంతర వేప పిండి, లింగాకర్షక బుట్టలను రైతులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ వై.లక్ష్మి, ఐసీఆర్పీలు డి.అరుణ, దుర్గా భవాని, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల నేపధ్యంలో పటిష్టమయిన బందోబస్తు

**అనంతపురం** అనంతపురం జిల్లాలో స్థానిక ఉప ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద శనివారం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏటువంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ రవిశంకర్ రెడ్డి 144 సెక్షన్ ని అమలు చేస్తూ దాదాపు 50మందితో పటిష్టమైన బందోబస్తు చేపట్టారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భంగా నిర్వహించిన వార్డు మెంబర్ల స్థానాలకు పోలింగ్ ప్రక్రియ శనివారం ఉదయం 7 గంటలకే ప్రారంభమైంది. 9 గంటల సమయానికి యాడికి మండలంలో 19వ వార్డులో 985 ఓట్లుకు 230, రాయలచెరువు 12 వార్డులో 380ఓట్లుకు 119, పెద్దవడుగూరు మండలం వెంకటాంపల్లి 4వ వార్డులో 112 ఓట్లుకు 56 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఐరాల మండలం, కాణిపాకం అగరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 5 వ వార్డ్ గ్రామ పంచాయతీ ఎన్నికలను జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 6 మండలాలలో ఏడు వార్డుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నామని, శాంతిపురంలో రెండు వార్డుల్లో యాదమరి కాశీరాళ్లలో 1, ఐరాలలో 1, కాణిపాకంలో1, జీడీ నెల్లూరులో 1 వీకోటలో 1 మొత్తం 7 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు.

## ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నిరసన ధర్నాకు రాజ్యసభ సభ్యులు కె లక్ష్మణ్ మద్దతు



**హైదరాబాద్ :** ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ 48 గంటల నిరసన ధర్నా రెండో రోజున రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ విచ్చేసి నైతిక మద్దతు తెలియజేసి సంక్షేమ పథకాల అమల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుని తీవ్రంగా తప్పుపట్టారు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు ఆశ్రిత పక్షపాతం రాజకీయ కోణంలో ఎంపికల్ని ఆపాలని డిమాండ్ చేశారు. కమలదళం కదిలిందని రాబోయే రోజుల్లో కలెక్టర్ కార్యాలయాలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల ముట్టడి కొనసాగిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఇంకా ఎంతోకాలం ప్రజల్ని మోసగించలేరని వారు పేర్కొన్న. డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణం, దళిత బంధువు, బీసీ బందు, గృహలక్ష్మి పథకాలు , దివాలా తీసిన ఖజానాలతో అమలు సాధ్యమేనా అని అన్నారు ఎందుకు ప్రజల్ని మోసగిస్తున్నారు అని ప్రశ్నించారు.

## జాతీయ రహదారి భూ సేకరణ క్లైములు క్లియర్ చేయండి

**– రెవెన్యూ అంశాలలో నిర్ధేశించిన లక్ష్యాన్ని చేధించండి**

**– రెవెన్యూ అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**నంద్యాల** ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను కాల పరిమితి లోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో భూసేకరణ, పిఓఎల్ఆర్ రీ సర్వే, చుక్కల భూములు, ఓటర్ల జాబితా సవరణ, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై తాసిల్దార్ లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 340సి, 167కె జాతీయ రహదారుల భూములకు సంబంధించి భూ సేకరణ పూర్తయి పెండింగ్లో ఉన్న క్లైమ్ లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత నివేదికలను ఈనెల 24వ తేదీ లోపు సమర్పించాలని సంబంధిత మండల తహసిల్దార్లను ఆదేశించారు. భూ వివాదాలను పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని...రీసర్వే ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించి పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు.అన్ని మండలాల్లో పెండింగులో వున్న ఫార్మ్ 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దాదాపు 5170 దరఖాస్తులను వేగవంతంగా, పారదర్శకంగా విచారించి ఈ నెల 21వ తేదీలోగా ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని తాసిల్దార్ లను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలు, ఇళ్ల పట్టాలకు అవసరమైన భూములు, సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు. అన్ని మండలాల్లో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో లో డిఆర్ఓ పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కామేశ్వరరావు, వెంకటశివ సంబంధిత డివిజన్, మండలాల ఆర్డీవోలు, తాసీల్ధార్లు, సెక్షన్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్... పరేషాన్



**బద్వేలు** ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఒక్కొక్కటి నీచిపోతున్నాయి దీనివల్ల రేషన్ కార్డ్ దారులు పలు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోకపోవడంతో వాహనాలు నడిపేందుకు డ్రైవర్లు ముందుకు రావడం లేదు కడప జిల్లా వ్యాప్తంగా 366 వాహనాలు ఉండగా అన్ని రేషన్ పంపిణీ చేస్తున్నాయని అధికారులు నమ్మ పలుకుతున్నారు కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి మరో విధంగా ఉంది బద్వేలు నియోజకవర్గంలోని పలు మండలాల్లో చాలా వాహనాలు నిలిచిపోయాయి వాటిలో కొన్ని వాహనాలు పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్నాయి ఇంటి వద్దకే వచ్చి రేషన్ అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పడం జరిగింది అట్టహాసంగా వాహనాలు ప్రారంభించారు కానీ వాటిలో చాలా వరకు పక్కనుండిపోయాయి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు ఎం డి యు వాహనాలు కొత్తగా ప్రవేశపెట్టినప్పుడు కేవలం కొన్ని నెలలు మాత్రమే రేషన్ కార్డుదారులకు సేవలు అందించారు రాను రాను వాహన డ్రైవర్లకు అందించే సొమ్ము గిట్టుబాటు కాకపోవడంతో వాటిని నిలిపివేస్తున్నారు ప్రతి రెండు వేల రేషన్ కార్డులకు ఒక ఎం డి యు వాహనాన్ని కేటాయించారు కొన్నిచోట్ల సెల్ ఫోన్ లకు సమాచారం ఇచ్చి రేషన్ పంపిణీ చేసేవారు ఇప్పుడు అలా లేదని చెప్పడంతో రేషన్ దుకాణాల వద్ద వినియోగదారులు గంటల తరబడి సరుకు కోసం వేచి చూడవలసి వస్తుంది వాహనాల నిర్వహణ ఖర్చులు కూలీల సమస్య ఎక్కువగా ఉన్నందున క్రమంగా ఎం డి యు నిలిపివేస్తున్నారు నెలకు ఒక్క వాహనం నిర్వాహనకు 21 వేల రూపాయలు కేటాయించగా 3 వేల రూపాయలు ఫైనాన్స్ కింద తీసుకొని 18 వేల రూపాయలు ఇస్తున్నారు వాహనానికి మరమ్మతులు చేయించాలన్న ఇతర ఏ సమస్య వచ్చ

# సిట్టింగ్‌ల మార్పు తథ్యం

సమాచారం. ఎర్రోళ్లకు టికెట్ ఇవ్వాలని మంత్రి హరీశ్‌రావు బలంగా కోరుతుండటం ఆయనకు కలిసొచ్చే అంశం. ఇక ఖమ్మం జిల్లా వైరాలో మదన్‌లాల్‌కు టికెట్ ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటే మదన్‌లాల్ కూడా కాంగ్రెస్ లో చేరాల్సి ఉండగా.. వైరాలో అవకాశం ఇస్తామన్న బీఆర్ఎస్ ముఖ్యుల హామీతోనే మనసు మార్చుకున్నట్లు సమాచారం. ఇక మునుగోడులో గుత్తా అమిత్‌రెడ్డి, కర్నాటి విద్యాసాగర్ బలమైన పోటీదారులుగా ఉన్నారు.

### అసంతృప్తులకు పదవులు

పూర్వ రంగారెడ్డి జిల్లాల్లో పట్నం బ్రదర్స్‌లో ఒకరైన పట్నం మహేందర్‌రెడ్డి తాండూరు టికెట్ కోసం గట్టిగా పట్టుబడుతుండడంతో వచ్చే టర్మ్‌లో మంత్రి పదవి ఇస్తానని ఆయనకు సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత నల్లగొండ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధం కాగా ఆయనకు అధిష్ఠానం నచ్చజెప్పి వచ్చే టర్మ్‌లో ఎమ్మెల్సీగా చాన్స్ ఇస్తామని ఒప్పించినట్లు తెలిసింది. ఇక స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజయ్యను తప్పించి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. వేములవాడ సిటింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌కు కూడా ఎమ్మెల్సీగా చాన్స్ ఇవ్వనున్నారు.

# అమేథీలో అన్న.. వారణాసి నుండి సోదరి

ఓటమి పాలయ్యారు. ఈసారి ప్రియాంక అక్కడ నుండి పోటీ చేస్తానంటే తనతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలంతా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అంతేకాదు, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో అమేథీ నుంచి గెలిచిన స్మృతి ఇరానీ.. తమకు ఓటేస్తే కిలో పంచదార కేవలం రూ.13 కే అందిస్తామని హామీ ఇచ్చారని, ఆ పంచదార ఎటు పోయిందని ఎద్దేవా చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథీ (యూపీ), వయనాడ్ (కేరళ) నుంచి పోటీ చేశారు. కేరళలో భారీ మెజార్టీతో విజయం సాధించిన ఆయన అమేథీలో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో 55వేల ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. ఒకవేళ, యూపీ కాంగ్రెస్ చీఫ్ వ్యాఖ్యలను బట్టి రాహుల్ అమేథీలో పోటీచేసి స్మృతినే మరోసారి బరిలో ఉంటే అక్కడి గట్టి పోటీ తప్పదు. 2004 నుంచి రాహుల్ గాంధీ వరుసగా అమేథీ నుంచి విజయం సాధించారు. మోదీ ఇంటి పేరు కేసులో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించి, రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయగా మళ్లీ ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్దరించారు. అయితే ఈ కేసులో వెలువడే తుది తీర్పును బట్టి రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో ఉంటారో.? లేదో.? అనేది ఆధారపడి ఉంటుంది.

# లడఖ్‌లో ఘోర ప్రమాదం

అందుకున్న రెస్క్యూ టీమ్ అక్కడికి చేరుకుని పరిశీలించింది. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కారు గ్యారిసన్ నుంచి లేహ్ లోని ఖేరికి ఆర్మీ సిబ్బంది ప్రయాణిస్తుంటే వారి వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయినట్లు సమాచారం. లేహ్ నుంచి న్యోమాకు సైనికులతో వెళ్తున్న ఏఎల్ఎస్ వాహనం శనివారం సాయంత్రం 5:45-6:00 గంటల ప్రాంతంలో లోయలో పడటంతో విషాదం చోటుచేసుకుంది. కాన్వాయ్‌లోని ఓ వాహనం కియారీకి 7 కిలోమీటర్ల సమీపంలో ఉండగా ఆర్మీ వాహనం ప్రమాదానికి గురైంది. ఇందులో మొత్తం 10 మంది సిబ్బంది ప్రయాణిస్తున్నారని, వారిలో తొమ్మిది మంది మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు. గాయపడ్డ సిబ్బందిని వైద్యం కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు ఇండియన్ ఆర్మీ అధికారులు వెల్లడించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై అధికారులకు ఇంకా స్పష్టత రాలేదు.

# సీట్ల ఖరారులో జగన్ మార్క్ డెసిషన్స్

పిలుపునిస్తున్నారు. ఇదే సమయంలో రాజకీయంగానూ వ్యూహాలకు పదును పెడుతున్నారు. 2019 ఎన్నికల్లో అమలు చేసి సక్సెస్ అయిన సోషల్ ఇంజనీరింగ్ ను ఈ సారి మరింత పక్కాగా అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. అభ్యర్థుల ఎంపిక పైన ఏడు దశల్లో సర్వేలు చేయిస్తున్నారు. సర్వేల్లో వెనుకబడిన ఎమ్మెల్యేలను పని తీరు మెరుగుపర్చుకోవాలని పదే పదే హెచ్చరిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక సమయానికి కూడా మెరుగుపడకపోతే వారిని మార్చక తప్పదని స్పష్టం చేస్తున్నారు.

### గెలుపే ప్రామాణికంగా

ఇప్పుడు వైసీపీ నుంచి 151 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. టీడీపీ, జనసేన నుంచి వైసీపీకి దగ్గరైన వారికి సీట్లు కేటాయించాల్సి ఉంది. అందులో వల్లభనేని వంశీ, కరణం బలరాం కుమారుడికి ఇప్పటికే సీట్లు ఖరారు చేసారు. వైసీపీ నుంచి టెక్కలి, అద్దంకి, కుప్పం, మండపేట, విజయవాడ తూర్పు, రాజమండ్రి అర్బన్ వంటి టీడీపీ ప్రాతినిధ్య నియోజకవర్గాలకు అభ్యర్దులను ప్రకటించారు. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో తిరిగి ఎంతమందికి సీట్లు దక్కుతాయనేది ఇప్పుడు పార్టీలో చర్చగా మారింది. ప్రస్తుతం ఉన్న వారిలో 20 శాతం మినహా అందిరికీ సీట్లు ఖాయమని విశ్వసనీయ సమాచారం. నలుగురు ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వంగా గీత, చింతా అనూరాధ, మార్గాని భరత ను అసెంబ్లీ బరిలో దింపుతారని తెలుస్తోంది.

### సీనియర్లకు ఎన్నికల బాధ్యతలు

ఎమ్మెల్యేల పని తీరు పైన ఐ ప్యాక్ తో పాటుగా మరో ఆరు సంస్థల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. మొత్తం 151 మంది ఎమ్మెల్యేల్లో 36 మందికి సీట్లు దక్కే అవకాశం లేదని విశ్వసనీయ సమాచారం.అదే సమయంలో టీడీపీ, జనసేన పొత్తులో ఏ పార్టీ ఏ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తున్నారు ఎవరిని బరిలో దింపే అవకాశం ఉంది అక్కడి సామాజిక సమీకరణాలు వైసీపీకి పక్కాగా ఉన్న ఓట్ బ్యాంక్ వంటికి పరిగణలోకి తీసుకొని అంచనాలకు భిన్నంగా ఈ సారి అభ్యర్దుల ఎంపిక ఉంటుందని పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. సీనియర్లలోని కొందరిని పోటీ నుంచి తప్పించి ఎలక్షన్ మేనేజ్ మెంట్ కు వినియోగిస్తున్నారు. సీట్లు దక్కని వారిని ముందుగానే బుజ్జగించి ఇతర అవకాశాలపైన హామీ ఇస్తున్నారు. ముందుగానే అభ్యర్దుల ఖరారు ద్వారా ప్రజలతో ఎక్కవగా మమేకం అవ్వటానికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు.

# ఏపీ పంచాయతీ ఎన్నికల్లో హెూరాహెూరీ

విజయం సాధించారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెం సర్పంచ్‌గా పరుచూరి విజయలక్ష్మి (టీడీపీ) 1526 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆమెకు 1,787 ఓట్లు రాగా వైకాపా మద్దతుదారు శాఖమూరి రవీంద్రబాబుకు 261 ఓట్లు వచ్చాయి. నెల్లూరులోని మనుబోలు మండలం,బండేపల్లి మూడో వార్డులో ఒక్క ఓటుతో వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి ఆవుల పొలమ్మ విజయం సాధించింది. ఏలూరులోని దెందులూరు మండలం,కొవ్వలి గ్రామంలో జరిగిన 11వ వార్డు ఎన్నికలలో వైయస్ఆర్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మొండి శ్రీను 288 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు మండలం ఎర్రమాడు ఉప ఎన్నికలో ఏడో వార్డు అభ్యర్థిగా వైసిపి బలపరిచిన చలివేంద్ర హరిబాబు విజయం సాధించారు. కృష్ణాజిల్లా, పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని గండిగుంట గ్రామంలో పదో వార్డుకు జరిగిన ఉపఎన్నికలో తెదేపా బలపరిచిన వీరంకి పాండురంగారావు 31 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నెల్లూరుజిల్లాలోరాపూరు మండలం పులిగిలపాడులో వార్డు ఎన్నికలో టిడిపి బలపరిచిన నిమ్మల రాజమ్మ వైసిపి మద్దతుదారుపై 23 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

జలదంకి మండలం వేములపాడు 7వ వార్డును టిడిపి బలపరిచిన పొట్లూరి ఆదిలక్ష్మి 34 ఓట్ల మెజార్టీతో సొంతం చేసుకున్నారు. కొండాపురం మండలం సాయిపేట 3వ వార్డులోటిడిపి మద్దతుదారు సానంంగుల రవి 65 ఓట్ల తేడాతో గెలుపొందారు. చేజర్ల మండలం పాతపాడు ఐదో వార్డు ఎన్నికలో టిడిపి, వైసిపి మద్దతుదారులిద్దరికీ.. సమానంగా 32 ఓట్లు వచ్చాయి. అనకాపల్లి జిల్లా యస్ రాయవరం మండలం లింగరాజుపాలె 5వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో టిడిపి మద్దతుదారు కుప్పలా నాగనూక గౌరి 11 ఓట్ల తేడాతో గెలుపొందారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం హాఫ్ పేట 7వ వార్డులో టిడిపి మద్దతుదారువల్లూరు శివానందం విజయం సాధించారు. అనంతపురంలో గార్లదిన్నె మండలం బూదేడు గ్రామపంచాయతీ 9 వార్డు ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థి సుంకమ్మ 21 ఓట్లతో విజయం సాధించారు.

యల్లనూరు మండలం జంగం పల్లి గ్రామ సర్పంచి ఉప ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థి కుళ్ళాయప్ప నాయుడు 18 ఓట్లతో విజయం సాధించారు. బాపట్లలో కొల్లూరు మండలం చిలుమూరు 4వ వార్డులో టిడిపి విజయం టీడీపీ విజయం సాధించింది. ప్రకాశంలో టంగుటూరు మండలంలోని పొందూరు గ్రామం ఉప ఎన్నికలో టిడిపి బలపరిచిన అభ్యర్థి పిడికిటి శ్రీనాథ్ 68 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. చీమకుర్తి మండలం మంచికలపాడు గ్రామంలో జరుగుతున్న ఒకటో వార్డు ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బాదర్ సింగ్ గారి బాలాజీ సింగ్ వైసీపీ అభ్యర్థిపై 28 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ మూలగుంటపాడు 10వ వార్డు సభ్యునిగా టిడిపి బలపరచిన అభ్యర్థి అంబటి శ్రీనివాసులు 63 ఓట్లు మెజారిటీ గెలుపొందారు. చెన్నపనాయునీ పల్లి గ్రామంలో జరిగిన వార్డు సభ్యుని ఉప ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థి యనమల వెంకట నాగరాజు 4 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

# యువగళంలో మరో మైలురాయి

పేదల ఇళ్లని క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తానని హామీ ఇస్తూ శిలాఫలకం ఏర్పాటు చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో నివసిస్తున్న ఇళ్లు లేని నిరుపేదలకు 20 వేల ఇళ్లు నిర్మిస్తాననే హామీతో లోకేశ్ శిలాఫలకం ఏర్పాటు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో లోకేష్ యువగళం పాదయాత్ర పూర్తి అయింది. ప్రకాశం బ్యారేజీ వద్ద ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలు లోకేష్ కు వీడ్కోలు పలికారు. అక్కడి నుంచి ప్రకాశం బ్యారేజ్ మీదుగా పాదయాత్ర కొనసాగించారు. టీడీపీ శ్రేణులతో ప్రకాశం బారేజ్ పసుపుమయంగా మారింది. సుమారు రెండు కిలోమీటర్ల మేర జనప్రభంజనం కనిపించింది. భారీగా తరలి వచ్చిన జనంతో ప్రకాశం బ్యారేజీ పరిసరాలు, జనసంద్రంగా మారాయి. యువనేత లోకేష్ కు ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాల నడుమ కేరింతలు కొట్టారు. బాణాసంచా మోతలు, నినాదాలతో ప్రకాశం బ్యారేజీ పరిసరాలు హెూరెత్తాయి. భారీ గజమాలలు, పూలవర్షంతో యువనేతను అభిమానులు ముంచెత్తారు. ప్రస్తుతం ఉమ్మడి కృష్ణా జిల్లాలో లోకేశ్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది.చిత్తూరు జిల్లా కుప్పం నుంచి జనవరి 27న లోకేష్ 'యువగళం' పాదయాత్ర తొలి అడుగు పడింది. ఫిబ్రవరి 6 తేదీ 100 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి రూరల్ చిన తిమ్మసముద్రం-2 వద్ద మార్చి 9న 500 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నారు. ఏప్రిల్ 21న కర్నూలు జిల్లాలోని ఆదోని టౌన్ సిరిగుప్ప క్రాస్ వద్ద వెయ్యి కిలో మీటర్ల మైలు రాయిని లోకేష్ దాటారు. కేవలం 77వ రోజుల్లో లోకేష్ వెయ్యి కిలోమీటర్లు నడిచారు. కడపలో జూన్ 6వ తేదీ లోకేష్ 1500 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కడపలో మెరుగైన డ్రైనేజి వ్యవస్థకు అలంఖాన్ పల్లె శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. జులై 11న కావలి నియోజకవర్గంలో 153వ రోజు లోకేష్ 2000 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేశారు. తాజాగా ఆగస్టు 19న 2500 కిలోమీటర్ల మైలు రాయిని దాటి పాదయాత్ర కొనసాగిస్తున్నారు. పాదయాత్రలో లోకేష్ అధికార వైసీపీపై మాటల తూటాలు పేల్చుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. అలాగే వైసీపీ నేతల అవినీతిని నిలదీస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్నివిధాలుగా వెనకబడిందని విమర్శలు చేస్తున్నారు.

### 2500 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందిలా..

- 2023 జనవరి 27 పాదయాత్ర ప్రారంభం
- ఫిబ్రవరి 6న పూతలపట్టు నియోజకవర్గం 100 కిలోమీటర్లు
- మార్చి 9 మదనపల్లె నియోజకవర్గం 500 కిలోమీటర్లు
- ఏప్రిల్ 21 ఆదోని నియోజకవర్గం 1000 కిలోమీటర్లు
- జూన్ 6 కడప నియోజకవర్గం 1500 కిలోమీటర్లు
- జులై 11 కావలి నియోజకవర్గం 2000 కిలోమీటర్లు
- ఆగస్టు 19 మంగళగిరి నియోజకవర్గం 2500 కిలోమీటర్లు

# పోస్ట్ పెడితే.. ఫలితం అనుభవించాల్సిందే

ఉపయోగిస్తే దాని ప్రభావం రీచ్ గురించి మరింత జాగ్రత్తగా ఉండాలి' అని పిటిషనర్ తరఫు న్యాయవాదికి ధర్మాసనం తెలిపింది.తన క్లయింట్ కంటి అనారోగ్యానికి మందులు వేసుకోవడం వల్ల ఆ రోజున షేర్ చేసిన పోస్ట్‌లోని విషయాలను సరిగ్గా చదవలేకపోయాడని మాజీ ఎమ్మెల్యే తరఫు లాయర్ వాదించారు. ఈ సందర్భంగా ధర్మాసం జోక్యం చేసుకుంటూ సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. సోషల్ మీడియాను ఉపయోగించడం తప్పనిసరి అని ఎవరైనా భావిస్తే దాని పర్యవసానాలను కూడా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది.ఇక, 2018 ఏప్రిల్ 19న మహిళా జర్నలిస్ట్‌లను కించపరిచేలా అభ్యంతరకమైన పోస్ట్ పెట్టినట్టు హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పోస్ట్‌పై మహిళా జర్నలిస్ట్‌లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమిళనాడులోని పలు ప్రాంతాల్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, పోస్ట్ తీవ్రత గురించి అంచనా వేయలేకపోయినట్టు శేఖర్ తరఫున న్యాయవాది కోర్టుకు వివరించారు. తన పోస్ట్‌పై దుమారం రేగడంతో ఆయన కొద్ది గంటల్లోనే దానిని ఫేస్‌బుక్ నుంచి తొలగించారని వివరించారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ.. తాను చేసిన పనికి క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. 'ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్ట్‌ను క్షుణ్ణంగా చదివితే మహిళా జర్నలిస్ట్‌లను కించపరిచేవిగా ఉన్నాయి ఇవి చాలా నీచమైన పదాలు తమిళనాడులో మొత్తం పత్రికలకు వ్యతిరేకంగా కంటెంట్ చాలా అవమానకరంగా ఉంది ప్రస్తుతం మనం సోషల్ మీడియా యుగంలో ఉన్నాం ప్రపంచంలోని ప్రతి వ్యక్తి జీవితాన్ని ఇది ప్రభావితం చేస్తోంది సోషల్ మీడియాలో పెట్టే ఏ మెసేజ్ లేదా పోస్ట్ ప్రపంచ నలుమూలలకు క్షణాల్లో చేరిపోతుంది ఇందులో చేసే ప్రకటనలు, పెట్టే పోస్ట్‌ల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా ఉండాలి' అని మద్రాసు హైకోర్టు వ్యాఖ్యానించింది.

# ఆయుష్మాన్ భారత్ ఓ అద్భుతం

నిర్వహిస్తున్నందుకు ముందుగా భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో భారత్ అనుసరిస్తోన్న విధానాలను కొనియాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రశంసలు కురిపించారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్, యు ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య హామీ పథకం ఆయుష్మాన్ భారత్‌ను అభివృద్ధి చేయడంలో భారత ప్రభుత్వ చర్యలు అభినందించదగినవి అని వ్యాఖ్యానించారు.'నేను ఓ ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి వెళ్లాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కనీసం వెయ్యి గృహాల వరకు సేవలందిస్తుండటం చూసి ఆశ్చర్యపోయాను గుజరాత్‌లోని టెలీ-మెడిసిన్ సౌకర్యం కూడా చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది వైద్య రంగంలో డిజిటల్ సేవలు ఒక విప్లవాత్మక మార్పు జీ20 సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భారత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు' అని టెడ్రోస్ అన్నారు. 'స్థానికంగా ప్రిస్క్రిప్షన్లు, చికిత్సను అందించే టెలిమెడిసిన్ సేవలను ఇక్కడ అందిస్తున్నారు.. ఆరోగ్య సంరక్షణ చర్యలకు ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ' అని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ ఈ సమావేశాలకు సుమారు 70 దేశాల నుంచి ఆరోగ్యశాఖ మంత్రులు, ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. జీ20 అధ్యక్ష హెూదాలో ఈ సదస్సు ద్వారా భారత్ మేము అవలంబిస్తున్న ఆరోగ్య విధానాల గురించి ప్రజలకు తెలియజేశామని మోదీ ప్రభుత్వం ఆరోగ్యానికి ఏ స్థాయిలో ప్రాధాన్యతనిచ్చిందో చెప్పే ప్రయత్నం చేశారు. ఆగస్టు 17న మొదలైన ఈ సమావేశాలు శనివారం ముగియనున్నాయి. 'ఈ సమావేశం ప్రధానంగా మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించింది అత్యవసర ఆరోగ్య సమస్యలు నివారణ, యాంటీ మైక్రోబయాల్ రెసిస్టెన్స్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిస్థితులకు అనుగుణంగా స్పందించి సిద్ధంకావడం. సురక్షితమైన, ప్రభావవంతమైన, నాణ్యమైన సేవలందించే విధంగా ఫార్మసీ రంగాన్ని బలోపేతం చేయడం గురించి ప్రస్తావించాం' అని కేంద్ర మంత్రి తెలిపారు. గతేడాది డిసెంబరు 1న భారత్ జీ20 అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌కు నాయకుల్లేరు, బీజేపీకి కేడర్ లేదు

సాధిస్తామని, కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ కొడతారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా లీడర్లు లేరన్నారు. టికెట్లకు దరఖాస్తులు తీసుకుంటున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులను తేల్చేందుకు అప్లికేషన్లు తీసుకుంటారని గుర్తుచేశారు. అభ్యర్థుల కోసం అప్లికేషన్లు అమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ రేపు రాష్ట్రాన్ని కూడా అమ్ముతుందని ఎద్దేవా చేశారు. ఇలాంటి వాళ్లు ప్రజలకు న్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. దాదాపు 35, 40 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేరన్నారు. అందుకే అభ్యర్థుల వేట కోసం డబ్బు తీసుకుని దరఖాస్తులు తీసుకుంటున్నారని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఏం చెప్పింది, అధికారంలోకి చేసింది ఏంటని రాష్ట్ర ప్రజలు కూడా గమనిస్తున్నారు. కరెంట్ పరిస్థితి ఎలా ఉంది, రైతుల పరిస్థితి ఎలా ఉంది కర్ణాటకలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసున్నారు. ఓడ దాటే వరకు ఓడ మల్లప్ప, దాటాక బోడ మల్లప్ప అనేలా కాంగ్రెస్ తీరు ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ పై సంపూర్ణ విశ్వాసం ఉందని, వరుసగా మూడోసారి గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్ మరోసారి సీఎం పీఠంపై కూర్చుంటారని హరీష్ రావు చెప్పుకొచ్చారు.బీఆర్ఎస్, బీజేపీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో సినిమా చూపించేది ప్రజలని, సినిమా చూసేది మాత్రం బీఆర్ఎస్ పార్టీ నేతలని బీజేపీ నేత ఈటల రాజేందర్ మంత్రి కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇది ట్రైలర్ మాత్రమేనని.. ప్రతిపక్షాలకు అసలు సినిమా ముందు ఉందని స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఈటల ఈ విధంగా సమాధానం ఇచ్చారు. సినిమా అయినా, ట్రయల్ అయినా అది ప్రజలే చూపిస్తారని, నాయకులు కాదని అన్నారు. సినిమా చూపించేది ప్రజలైతే, చూడాల్సింది బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు సినిమా చూపించబోతున్నారన్నారు. అందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు. గిరిజన, దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయింది అన్నిరంగాల్లో తెలంగాణ నంబర్ వన్ అని బుకాయుస్తున్నారు ఈటల విమర్శించారు. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్లు భయపెట్టిస్తున్నాయని గిరిజన మహిళపై జరిగిన దాడి చూసి తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకుందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మహిళ మీద జరిగిన దౌర్జన్యం మీద సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# సినిమా చూపించేది ప్రజలు

అన్నారు. సినిమా చూపించేది ప్రజలైతే, చూడాల్సింది బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు సినిమా చూపించబోతున్నారన్నారు. అందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గారి ఏలుబడిలో గిరిజన, దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయింది అన్నిరంగాల్లో తెలంగాణ నంబర్ వన్ అని బుకాయుస్తున్నారు ఈటల విమర్శించారు. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్లు భయపెట్టిస్తున్నాయని.. గిరిజన మహిళపై జరిగిన దాడి చూసి తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకుందని ఆరోపించారు. షీ టీమ్ పెట్టినం అని చెప్తున్నారు. అర్ధరాత్రి కూడా స్వేచ్చగా తిరగవచ్చు అని చెప్పారు. కానీ ఎల్ బి నగర్ లో కూతురు పెళ్లి కోసం వెళ్ళి వస్తున్న మహిళను పోలీసులే తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారన్నారు. క్యారెక్టర్ లేని మహిళగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఆమెను కొట్టిన తీరును తీవ్రంగా ఖండించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మహిళ మీద జరిగిన దౌర్జన్యం మీద సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వత్ తెలంగాణ గమనిస్తోందని చెప్పరానిచోట్ల కొట్టిన తీరుపై స్పందించాలన్నారు. చిన్న ఉద్యోగుల మీద చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. మరియమ్మ అనే దళిత మహిళను యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో కొట్టి చంపారని గుర్తు చేశారు. దళిత, గిరిజన మహిళలపై జరుగుతున్న సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బేషరుతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్ చేస్తున్న పనులని ప్రజలు మర్చిపోరు మర్లపడతారని హెచ్చరించారు. సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్ లో దళితబంధు, డబుల్ బెడ్ రూం కోసం రోడ్డు ఎక్కుతున్నారు. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులను పెట్టీ అరెస్ట్ చేయించారు. పోలీసులతో ఎన్నాళ్ళు రాజ్యం నడిపిస్తారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.

# చందానగర్‌లో అమానవీయ ఘటన



హైదరాబాదు (ప్రశ్న న్యూస్) తొమ్మిది ఏళ్ల కన్న కూతురిని కిరాతకంగా చంపిన కసాయి తండ్రి బీహెచ్ఈఎల్ లోని జ్యోతి స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్న మోక్షజ్ఞ ను స్కూల్‌లో నుండి మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన చంద్రశేఖర్, పెన్సిల్ బ్లేడ్‌తో మోక్షగ్న (9) గొంతుకోసిన తండ్రి చంద్రశేఖర్, పాప మృతిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం, పెద్దఅంబర్ పెట్ ఓ ఆర్ ఆర్ లో కారుకు ప్రమాదం కావడంతో బయటపడ్డ హత్యా ఉదంతం, కొన్నాళ్లుగా హిమ భార్యతో విడిగా ఉంటున్న నిందితుడు చంద్రశేఖర్, దీనితో మూడు రోజులకు ఒకసారి పాపని చూడటానికి వెళ్తున్న తండ్రి, నాలుగున్నర గంటల సమయంలో ఓఆర్ఆర్ పైకెక్కిన నిందితుడు, ఓఆర్ఆర్ పై డివైడర్ను ఢీ కొట్టి యాక్సిడెంట్ గా చిత్రీకరించి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్పేట్ ఓఆర్ఆర్ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు.మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీస్ లు.

# పుట్ట మధు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

**- యువజన కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్**



**మంథని(ప్రశ్న న్యూస్,)** జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జిపుట్ట మధుకర్ సామాజిక వర్గాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలనియువజన కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోకల మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్ తోకల మల్లేష్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమంలో జడ్పిచెర్మెన్ చేసిన వాక్యలను తీవ్రంగా ఖండించారు.మంథని చౌరస్తాలో గౌడ్ లు, బ్రాహ్మణులు ఎదురు పడుతే యుద్ధ వాతావరణం నెలకొని ఉండేదని పదే పదే రెచ్చ గొట్టి గొడవలు సృష్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని అన్నారు.ఈ ప్రాంతాన్ని ఫ్యాక్షన్ వైపు మళ్లించేలా పుట్ట మధు చేస్తున్నారన్నారు .శ్రీధర్ బాబు పేరు ఎత్తనిదే మీకు పూట గడువని పరిస్థితి ఉందని అన్నారు.మీపార్టీ నాయకులే నీకు నేరచరిత్ర ఉంది టికెట్ ఇవ్వవద్దని సమావేశం నిర్వహించారని మీ అంతర్గత సమస్యను పరిష్కరించుకోలేక విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.మళ్ళీ నాకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే హైదరబాద్ లో హాస్టల్ సదుపాయం కలిపిస్తానని అనడం జరిగింది. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయని నువ్వు మళ్ళీ ఓటు వేస్తే చేస్తావని మంథని ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు .త్రివేణి గళం అనే ఆన్లైన్ పత్రికతో శ్రీధర్ బాబు పైన చేస్తున్న దృష్ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.మంథని మధుకర్ కేసులో నిజా నిజాలు తేల్చి నిందితులు ఏ పార్టీ లో ఉన్న శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల రమేష్,గొల్లపల్లి శ్రీనివాస్, గుండేటి రాజశేఖర్,పోరండ్ల రంజీత్,రాజా గౌడ్,ఎరుకల మోహన్ సాయి, పోగుల మహేందర్ పోగుల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ఈఈ**



మంథని( ప్రశ్న న్యూస్) శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ఎగువ భాగానకురుస్తున్న వర్షం కారణంగా, ఏ సమయం లోనైనా ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి, వరద నీరు గోదావరి నది లోకి వదిలే అవకాశం ఉన్నది ప్రాజెక్టు ఈ ఈ డివిజన్ నెం .1 ఒక ప్రకటనలో తెలిపారు.గోదావరి నదీ దిగువ పరివాహక ప్రాంతం లోకి పశువులు,చేపలు పట్టేవారు,పశువుల కాపరులు రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు, పోలీస్,రెవెన్యూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

# ఫోటో గ్రాఫర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- మంథని మునిసిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ**



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ 184వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిసారిగా కెమెరాని ఆవిష్కరించి ప్రపంచానికి కెమెరాను పరిచయం చేసిన లూయిస్ జాక్వెస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమనికి మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అందరూ సమన్వయంతో పని చేయాలని ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్ తూర్పాటి సత్యనారాయణకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీలో ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న సందర్భంగా శాలువతో సన్మానించారు .ఈకార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు దండు రమేష్, ప్రధాన కార్యదర్శి జెట్టి శంకర్, కోశాధికారి నాగెల్లి మహేష్ ఇతర సీనియర్ ఫోటోగ్రాఫర్లు ప్రతాప్, గంధం నాగేష్, తూర్పాటి దామోదర్‌గంధం అంజిబాబు, మాజీ అధ్యక్షులు అన్నం దేవేందర్,కొమ్మిడి క్రాంతి, తొగరి కిరణ్, మిట్టపెల్లి కిషోర్, బర్ల కుమార్, నల్ల చంద్రశేఖర్, సాగర్ ,ప్రసాద్, సాయి, సూర్య, దండు రమేష్, అఖిల్, సంతోష్, సభ్యులు తదితరులు పాల్గొనారు

## ఖుషీగా వస్తోన్న

# రౌడీ హీరో




రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఖుషి మూవీతో ప్రేక్షకుల ముందుకి రావడానికి రెడీ అవుతున్నారు. సెప్టెంబర్ 1న ఈ చిత్రం ఐదు భాషలలో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. లవ్, రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని శివ నిర్వాణ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. ఇప్పటికే సాంగ్స్ , ట్రైలర్ ప్రేక్షకులని బాగా ఆకట్టుకున్నాయి. దీంతో మూవీపై మంచి పాజిటివ్ బజ్ ఉంది. కచ్చితంగా ఈ చిత్రంతో విజయ్ మరో బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకుంటాడని భావిస్తున్నారు. శాకుంతలం లాంటి డిజాస్టర్ ని చూసిన సమంతకి కూడా ఒక సాలిడ్ హిట్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అలాగే లైగర్ దెబ్బతో ఇబ్బంది పడిన విజయ్ కి కచ్చితంగా హిట్ కావాలి. టక్ జగదీశ్ తో ఫస్ట్ డిజాస్టర్ ఖాతాలో వేసుకున్న శివ నిర్వాణ కూడా ఖుషితో హిట్ కొట్టి తన ఇమేజ్ కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత విజయ్, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో మూవీ రెగ్యులర్ షూటింగ్ ని స్పీడ్ అప్ చేయనున్నారు. ఇప్పటికే మూవీ షూటింగ్ స్టార్ట్ అయ్యి ఫస్ట్ షెడ్యూల్ కూడా కంప్లీట్ అయ్యింది. మూవీలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. పాన్ ఇండియా లెవల్ లోనే తెరకెక్కుతోన్న ఈ సినిమాలో విజయ్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ రోల్ లో కనిపించబోతున్నాడు. గ్యాంగ్ స్టార్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా కథాంశం ఉంటుందంట. ఈ మధ్య గ్యాంగ్ స్టార్ కథలకి సౌత్ లో ఫుల్ డిమాండ్ ఉంది. లోకేష్ కనగరాజ్ కంప్లీట్ గా అలాంటి కథలతోనే సక్సెస్ లు అందుకుంటున్నాడు. తాజాగా వచ్చిన జైలర్ మూవీ కూడా అదే జోనర్ లో వచ్చి సూపర్ హిట్ అయ్యింది. ఇక ప్రశాంత్ నీల్ కూడా గ్యాంగ్ స్టార్ బ్యాక్ డ్రాప్ స్టోరీస్ తోనే మూవీస్ చేస్తూ పాన్ ఇండియా ఇమేజ్ తెచ్చుకున్నారు. ఇప్పుడు విజయ్ దేవరకొండ కూడా గౌతమ్ తిన్ననూరితో అదే గ్యాంగ్ స్టార్ బ్యాక్ డ్రాప్ లో పీరియాడిక్ జోనర్ లోనే మూవీ చేయబోతున్నాడు. ఈ సినిమాకి అనిరుద్ మ్యూజిక్ అందిస్తున్నారు. దీంతో కచ్చితంగా అదిరిపోయే సాంగ్స్ తో పాటు గూస్ బాంబ్స్ క్రియేట్ చేసే బ్యాగ్రౌండ్ స్కోర్ ఉంటుందనే మాట వినిపిస్తోంది.




# అమెరికా వెళ్లిపోయిన సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సినిమాలకు బ్రేక్ ఇస్తున్నానని ప్రకటించి చాలా రోజులే అవుతోంది. ఆమె కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ క్రమంలో చికిత్స తీసుకోవాలని అనుకుంది. దాని కోసం షూటింగ్స్ అన్నీ పూర్తి చేసుకొని దాదాపు సంవత్సరం పాటు వీటన్నింటికీ దూరంగా అమెరికా వెళ్లాలని అనుకున్నారు. నిజానికి సమంత తన షూటింగ్స్ మొత్తం ఎప్పుడో పూర్తి చేసుకున్నారు. షూటింగ్స్ అయిపోగానే, కొన్ని దేవాలయాలను సందర్శించారు. అనంతరం ఈషా ఫౌండేషన్ సద్గురు ఆశ్రమంలోనూ కొద్ది రోజులు సేదతీరారు. ఇంకా, ఎందుకు అమెరికా వెళ్లలేదు అనే సందేహం చాలా మందికి కలిగింది. కానీ, ఆమె భుజాలపై ఖుషీ బాధ్యత ఉంది. ఆమె నటించిన ఖుషీ మూవీ విడుదలకు రెడీ అవుతోంది. అయితే, ఈ మూవీ ప్రమోషన్స్ కచ్చితంగా సమంత చేయాల్సిందే. ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కి రాలేకపోయినా, స్పెషల్ ఖుషీ మ్యూజిక్ కాన్సర్ట్ నిర్వహించారు. దాంట్లో సమంత విజయ్ తో కలిసి డ్యాన్సులు వేసింది. మూవికి ఎంత అవసరమో, అంత ప్రమోషన్స్ చేసేసింది. అంతేకాదు, విజయ్ తో కలిసి సోషల్ మీడియా సెలబ్రెటీలతో కలిసి కూడా సందడి చేసింది. ఇప్పుడు, ఖుషీ బాధ్యత కూడా తీరడంతో ఆమె తన చికిత్స పై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే ఆమె అమెరికా బయలుదేరి వెళ్లిపోయింది. గత రాత్రి ఆమె హైదరాబాద్ నుంచి న్యూయార్క్ వెళ్లిపోయారు. ఇక, నాలుగైదు నెలలు సమంత మనకు కనిపించకపోవచ్చు. చికిత్స మొత్తం తీసుకున్న తర్వాతే సమంత మళ్లీ హైదరాబాద్ కి రానున్నారు.



## భోళాశంకర్‌పై

# ఆగని ట్రోల్స్


మెగాస్టార్ చిరంజీవి నటించిన 'భోళా శంకర్' రిలీజ్ అనంతరం సోషల్ మీడియాలో ఎలాంటి కామెంట్లు వైరల్ అయ్యాయో తెలిసింది. చిరంజీవి ని పెద్ద ఎత్తున ట్రోల్ చేసారు. సినిమా ఫలితం సంగతి పక్కనబెడి తే..ఆయన ఇమేజ్ ని సైతం విమర్శించే ప్రయత్నాలు చేసారు. ఇంతవరకూ చిరంజీవి ఇలాంటి అనుభవాన్ని ఫేస్ చేయలేదు. చిరంజీవి కెరీర్ లో విజయాలతో పాటు..ఎన్నో పరాజయాలున్నాయి.

'ఆచార్య' కూడా ఫ్లాప్ అయింది. కానీ ఆ సినిమాపై అంతగా వ్యతిరేకత రాలేదు. కానీ 'భోళా శంకర్' విషయంలో మాత్రం అభిమానులు కూడా నిరుత్సాహపడటంతో ట్రోలర్ మరింత చెలరేగారు. తాజాగా ఈ అంశంపై యంగ్ హీరో కార్తికేయ గుమ్మడికోండ స్పందిచారు. 'సినిమా నచ్చకపోతే నచ్చలేదని చెప్పండి. అందులో తప్పు లేదు. కానీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం భావ్యం కాదు. చిరంజీవి అనే కాదు..ఎవరినీ కూడా అలా విమర్శించొద్దు. అనుకున్న స్థాయిలో సినిమా ఆడకపోతే నేరం అవుతుందా? చిరంజీవి తన కెరీర్‌లో ఎన్నో కష్టాలు..నష్టాలు చూసొచ్చారు. ఆయన చూసిన ఒడిదుడుకుల ముందు 'భోళా శంకర్' చాలా చిన్నది. ఇలాంటి వాటిని చిరంజీవి గారు పట్టించుకోరు.

ప్రస్తుతం గురించి ఆలోచించకుండా ఆయన తదుపరి సినిమాపై దృష్టి పెడతారని తనకు అనిపిస్తోంది' అని అన్నారు. చిరంజీవికి -కార్తికేయ వీరాభిమాని. మెగాస్టార్ స్ఫూర్తితోనే సినిమాల్లోకి వచ్చాడు. పరిశ్రమలో ఎలాంటి సపోర్ట్ లేకుండా ఎదిగిన నటుడు కార్తికేయ. అందుకే చిరంజీవి కూడా తనని గొప్ప అభిమానిగా భావిస్తారు. ఓ ఈవెంట్ లో కార్తికేయ-చిరంజీవి ని హత్తుకుని ఎంత భావోద్వేగానికి గురయ్యాడో తెలిసిందే. ఇది కలా? నిజమా? అన్నట్లు ఆశ్చర్యానికి గురయ్యాడు. ప్రస్తుతం కార్తికేయ సినిమా కెరీర్ సాఫీగానే సాగుతోంది. 'ఆర్ ఎక్స్ -100' విజయంతో మంచి పేరొచ్చింది. దీంతో అవకాశాలు బాగానే వస్తున్నాయి. ప్రస్తుతం 'బెదురులంక 2012 'అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ప్రచారానికి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా సహకరిస్తున్నారు.

## చంద్రముఖి-2కి హైలెట్ కానున్న

# కీరవాణి మ్యూజిక్



బాహుబలి-బాహుబలి2- ఆర్.ఆర్.ఆర్ -ఈగ సహా ఇతర సినిమాలకు అద్భుత సంగీతం అందించారు. అందుకే ఇప్పుడు చంద్రముఖి 2 విషయంలోను కీరవాణి తనదైన మార్క్ చూపిస్తారని అభిమానులు భావిస్తున్నారు. ఖ. వాసు దర్శకత్వం వహించిన చంద్రముఖి కి కొనసాగింపు కథతో చంద్రముఖి 2 తెరకెక్కుతోంది. చంద్రముఖి 2000ల ప్రారంభంలో పలు భాషల్లో విడుదలైంది. అత్యంత భారీగా విడుదల కానున్న ఈ చిత్రంలో కంగన రనౌత్- రాఘవ లారెన్స్, లక్ష్మి మీనన్, మహిమా నంబియార్, వడివేలు, రాధిక. సురేష్ మీనన్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఆర్.ఆర్.ఆర్ చిత్రంతో ఆస్కార్‌ని తొలిసారి భారతదేశానికి అందించిన ఘనత రాజమౌళి టీమ్ కి దక్కింది. రాజమౌళి-ఎం.ఎం.కీరవాణి ఇతర టీమ్ సభ్యుల కృషి ఫలితమిది. వారి ప్రతిభ ఎంతో గొప్పది. ఆస్కార్ ని తెలుగు లోగిళ్లలోకి తెచ్చిన 'నాటు నాటు.. పాటకు కర్తలుగా కీరవాణి-చంద్రబోస్ వంటి వారి కృషి ఎంతో ప్రత్యేకమైనది. నాటు నాటుతో సంగీత దర్శకుడిగా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ చిత్రం నుండి మొదటి సింగిల్ ట్రాక్ కొన్ని రోజుల క్రితం విడుదలై ఆకట్టుకుంది. మెలోడియస్ సాంగ్ కి కీరవాణి పనితనం ప్రధాన అస్సెట్ గా నిలుస్తోంది అనడంలో సందేహం లేదు. ఆసక్తికరంగా కీరవాణి ఈ చిత్రానికి పనిచేయడం అరుదైన ఘనతగా టీమ్ భావిస్తున్నట్టే ఉంది. ఇప్పుడు ఆస్కార్ గ్రహీత అయిన కీరవాణి 'చంద్రముఖి 2' కోసం ఏకంగా 10 పాటలకు స్వరాలు అందిస్తున్నారు. ఇంతకుముందే కీరవాణి స్వయంగా ఒక ట్వీట్ వేసారు.'చంద్రముఖి 2కి చివరి పని దినం. పి. వాసు సర్.. లైకాతో ఇది ఒక మరపురాని ప్రయాణం. ఒక పాట విడుదలైంది. మిగిలిన 9 పాటలను విడుదల చేయడానికి ఎదురుచూస్తున్నాను!' అని కీరవాణి వ్యాఖ్యను జోడించారు. బాహుబలి-బాహుబలి2- ఆర్.ఆర్.ఆర్ -ఈగ సహా ఇతర సినిమాలకు అద్భుత సంగీతం అందించారు. అందుకే ఇప్పుడు

ఆర్.ఆర్.ఆర్ చిత్రంతో ఆస్కార్‌ని తొలిసారి భారతదేశానికి అందించిన ఘనత రాజమౌళి టీమ్ కి దక్కింది. రాజమౌళి-ఎం.ఎం.కీరవాణి ఇతర టీమ్ సభ్యుల కృషి ఫలితమిది. వారి ప్రతిభ ఎంతో గొప్పది. ఆస్కార్ ని తెలుగు లోగిళ్లలోకి తెచ్చిన 'నాటు నాటు.. పాటకు కర్తలుగా కీరవాణి-చంద్రబోస్ వంటి వారి కృషి ఎంతో ప్రత్యేకమైనది.
నాటు నాటుతో సంగీత దర్శకుడిగా ఎం.ఎం.కీరవాణి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోయింది. మాస్ బీట్ తో ప్రపంచ ప్రేక్షకుల హృదయలను తాకారు. కారణం ఏదైనా కానీ స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ తర్వాత కంగన ఇప్పుడు ఎం.ఎం.కీరవాణితో కలిసి పని చేసే అరుదైన అవకాశాన్ని అదృష్టాన్ని దక్కించుకుంది. పి.వాసు తెరకెక్కిస్తున్న చంద్రముఖి 2లో కంగన టైటిల్ పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ కి చక్కని ప్రశంసలు దక్కాయి. ఇక చంద్రముఖి 2 భారతదేశంలో అతిపెద్ద విడుదలలలో ఒకటిగా ఉండబోతోంది. వినాయక చతుర్థి సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా
పెట్టుకున్నారు. ఈ చిత్రం నుండి మొదటి సింగిల్ ట్రాక్ కొన్ని రోజుల క్రితం విడుదలై ఆకట్టుకుంది. మెలోడియస్ సాంగ్ కి కీరవాణి పనితనం ప్రధాన అస్సెట్ గా నిలుస్తోంది అనడంలో సందేహం లేదు. ఆసక్తికరంగా కీరవాణి ఈ చిత్రానికి పనిచేయడం అరుదైన ఘనతగా టీమ్ భావిస్తున్నట్టే ఉంది. ఇప్పుడు ఆస్కార్ గ్రహీత అయిన కీరవాణి 'చంద్రముఖి 2' కోసం ఏకంగా 10 పాటలకు స్వరాలు అందిస్తున్నారు. ఇంతకుముందే కీరవాణి స్వయంగా ఒక ట్వీట్ వేసారు.'చంద్రముఖి 2కి చివరి పని దినం. పి. వాసు సర్.. లైకాతో ఇది ఒక మరపురాని ప్రయాణం. ఒక పాట విడుదలైంది. మిగిలిన 9 పాటలను విడుదల చేయడానికి ఎదురుచూస్తున్నాను!' అని కీరవాణి వ్యాఖ్యను జోడించారు.




ఎం.ఎం.కీరవాణి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోయింది. మాస్ బీట్ తో ప్రపంచ ప్రేక్షకుల హృదయలను తాకారు. కారణం ఏదైనా కానీ స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ తర్వాత కంగన ఇప్పుడు ఎం.ఎం.కీరవాణితో కలిసి పని చేసే అరుదైన అవకాశాన్ని అదృష్టాన్ని దక్కించుకుంది. పి.వాసు తెరకెక్కిస్తున్న చంద్రముఖి 2లో కంగన టైటిల్ పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ కి చక్కని ప్రశంసలు దక్కాయి. ఇక చంద్రముఖి 2 భారతదేశంలో అతిపెద్ద విడుదలలలో ఒకటిగా ఉండబోతోంది. వినాయక చతుర్థి సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్

చంద్రముఖి 2 విషయంలోను కీరవాణి తనదైన మార్క్ చూపిస్తారని అభిమానులు భావిస్తున్నారు. ఖ. వాసు దర్శకత్వం వహించిన చంద్రముఖి కి కొనసాగింపు కథతో చంద్రముఖి 2 తెరకెక్కుతోంది. చంద్రముఖి 2000ల ప్రారంభంలో పలు భాషల్లో విడుదలైంది. అత్యంత భారీగా విడుదల కానున్న ఈ చిత్రంలో కంగన రనౌత్- రాఘవ లారెన్స్, లక్ష్మి మీనన్, మహిమా నంబియార్, వడివేలు, రాధిక. సురేష్ మీనన్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## వైభవంగా బ్రహ్మానందం

# కుమారుడి పెళ్లి

### - హాజరైన ఆశీర్వదించిన కెసిఆర్, ప్రముఖులు



టాలీవుడ్ హాస్యబ్రహ్మ, పద్మశ్రీ బ్రహ్మానందం రెండో కుమారుడు సిద్ధార్థ పెళ్లి శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్స్‌లో రాత్రి 10.45 నిమిషాలకు ఘనంగా జరిగిన ఈ వివాహానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్ వంటి రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వించారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు, బాలకృష్ణ, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాన్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, హీరో శ్రీకాంత్ దంపతులు, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితర సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధవరులను ఆశీర్వదించారు. హాస్య బ్రహ్మ, తనదైన నటనతో వెయ్యికి పైగా చిత్రాల్లో భారతీయ ప్రేక్షకులకు వినోదం అందించిన నటుడు బ్రహ్మానందం.బూర వినయ్ కుమార్, పద్మజ దంపతుల పుత్రిక ఐశ్వర్య ను బ్రహ్మానందం కుమారుడు సిద్ధార్థ వివాహమాడారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరై.. నూతన దంపతులను ఆశీర్వదించారు.

## వర్గపోరు చక్ర  భంధంలో

# ప్రధాన పార్టీలు

- అన్ని పార్టీలలో వర్గపోరు చిచ్చు
- నాయకుల మధ్య సమన్వయ లోపమే వర్గపోరుకు కారణమా.?
- ఆది నుండి జండామోసిన వారిపై, ప్రత్యర్థి పార్టీల నుండి వారి ఆధిపత్య పోరాటమే కారణమా.?
- కొందరు సిట్టింగ్ ల ఏకపక్ష నిర్ణయాలే అసమ్మతి రాగాలకు కారణమా.?
- ఇతర పార్టీలతో పోల్చుకుంటే అధికార బీఆర్ఎస్ లోనే వర్గ పోరు అధికంగా ఉందా.?
- టికెట్ల వ్యవహారం ముగుసేనాటికి ఏ నాయకుడు ఏపార్టీలో ఉంటాడో చెప్పలేని గందరగోళ పరిస్థితి




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది అన్నీ రాజకీయ పార్టీలలో వర్గ పోరు తారస్థాయికి చేరుకుంటోంది. ప్రధానంగా అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో ప్రస్తుతం వర్గ పోరు అధినేతలను కలవరపాటుకు గురిచేస్తుంది. టికెట్లు దగ్గని వారు, పార్టీలో ప్రధాన్యం తగ్గిన వారు మరో ఆలోచన లేకుండా పార్టీని వీడి ఇతర పార్టీల గూటికి చేరుతున్నారు. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్ లో ఈ తరహా వర్గపోరు గట్టిగానే కనబడుతోంది. సర్వేల ఆధారంగానే సీట్ల కేటాయింపు ఉంటుందని అధినేత కేసీఆర్ చెప్పడంతో ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఎక్కువ ప్రధాన్యత ఉంటుందా లేక మాజీలకు ఎక్కువ ప్రధాన్యత ఉంటుందా అనే దానిని ఆ పార్టీ నేతలు తేల్చుకోలేక సతమతమవుచున్నారని సమాచారం. దీంతో చాలా నియోజకవర్గాల్లో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపధ్యంలో తాజాగా తాండూర్ నియోజకవర్గంలో టికెట్ కోసం రోహిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం మహిందర్ రెడ్డి పోటీ పడుచుండగా రోహిత్ రెడ్డికే టికెట్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ అధిష్టానం మొగ్గు చూపుతోందని, దీంతో పట్నం మహిందర్ రెడ్డి బీఆర్ఎస్ ను విడేందుకు సిద్దమవుతున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి.

ఇక ఇదే తరహ వర్గ పోరు మేడ్చల్, కామారెడ్డి వంటి నియోజకవర్గాలలో కూడా అధికార బీఆర్ఎస్ ను కలవరపెడుతోంది. అటు బీజేపీలో కూడా ఇదే తతంగం కొనసాగుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గంలో ఎంపీ దర్మపురి అరవింద్ కారణంగా బీజేపీ నేత వినయ్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరబోతున్నట్లు సమాచారం.ఇదిలాఉండగా అటు కాంగ్రెస్ లో కూడా ఈ తరహా తతంగమే కనిపిస్తోంది. పొంగులేటి ముఖ్య అనుచరుడు కాంగ్రెస్ నేత తెల్లం వెంకట్రావ్ తాజాగా బీఆర్ఎస్ లో చేరారు. ఆయన బీఆర్ఎస్ లో చేరడానికి పొంగులేటితో ఉన్న విభేదాలే కారణం అనే వార్తలు వినిపిస్తున్నాయి.

ఇక ఎప్పటి నుండో పార్టీలో తనకు ప్రధాన్యం దక్కడం లేదని అసహనంగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సైతం బీఆర్ఎస్ లో చేరతారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికల వేల మూడు ప్రధాన పార్టీలలో ఇక్కడి నాయకులు అటు అక్కడి నేతలు ఇటుగా మారుతు రాజకీయ వేడిని తీవ్ర స్థాయికి పెంచుతు అయోమయ పరిస్థితులను సృష్టిస్తున్నారు. మరి ఏ పార్టీ భవిష్యత్ ఎలా ఉందో మరి కొన్ని రోజులలో తేటతెల్లం కానుంది.

## కేసీఆర్‌కు తలనొప్పిగా

# మారిన టికెట్ల పంచాయితీ

- టికెట్లు దక్కనివారికి ప్రగతిభవన్ ఆహ్వానం
- టికెట్ దక్కని వారికి ఏదో ఒక పదవితో బుజ్జగించే ఆలోచనలో గులాభిబాస్
- ఎన్నికల ముందు అసంతృప్త స్వరాలు పెరగడం పార్టీకి ఎంత వరకు శ్రేయోస్కారం
- బీఅర్ఎస్ టికెట్ దక్కని వారికి బీజేపి కాంగ్రెస్ ఆఫర్లు
- అసంతృప్తులను పార్టీ మారకుండ బుజ్జగించడం కేసీఅర్ కు సాధ్యపడుతుందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది టికెట్ల పంచాయతీ గులాభి పార్టీ బాస్ కేసీఅర్ కు తీవ్ర తలనొప్పిగా మారింది. ప్రత్యర్థి పార్టీలను ఖాళీ చేసి కారు పార్టీని ఓవర్ లోడ్ చేసిన బాస్ ఇప్పుడు అందరు టికెట్ పంచాయతీ ముందుకేసుకొని అసమ్మతి స్వరాలను పెంచుతుండడంతో అసలుకే మోసం వచ్చే ఈ చర్యల వల్ల గట్టేక్కే వ్యూహంతో సర్వేల ఆధారంగానే టికెట్ల కేటాయింపు ఉంటుందని  చెపొచ్చు అందరి ఆశలపై నీళ్ళు చల్లే కార్యక్రమాన్ని ముందుకేసుకున్నాడని సమాచారం. అయితే కొంత మంది మాజీలు తమకు టికెట్ దక్కనిచో పార్టీకి రాం రాం చెప్పేందుకు సిద్దంగా ఉన్నరని తెలిసింది. ఒకవేళ వాళ్లకు టికెట్లు ఇస్తే ఓటమి తప్పదన్న పక్క సమాచారం నిండడంతో ఎన్నికల వేళ నాయకులు పార్టీని విడితే తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందనే భయంతో పార్టీ అధిష్టానం ఆందోళనలో ఉందని పలువురు నాయకుల వల్ల తెలిసింది. ఈ నేపద్యంలోనే అసంతృప్తి నాయకులను ఎలా బుజ్జగించాలో కేసీఅర్ కు అంతుచిక్కని సమస్యగా మారి తలపట్టుకున్నారని సమాచారం. ఈ నెల చివరి వారంలో బీఆర్ఎస్  అభ్యర్ధుల మొదటి జాబితా కేసీఆర్ ప్రకటించబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు రావడంతో ఆ జాబితాలో తమ పేరు ఉంటుందా లేదా అనే సందిగ్ధంలో సిట్టింగులు తీవ్ర ఉత్కంటత ఉన్నారు. తాజాగా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పట్నం మహిందర్ రెడ్డి తనకు టికెట్ రాని పక్షంలో పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఇదే విధంగా నియోజకవర్గాల వారీగా టికెట్ దక్కని చాలమంది నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అసంతృప్తిగా ఉన్న నాయకులకు టికెట్ దక్కకపోయిన ఇతరత్ర పదవులు అప్పగించే ఆలోచనలలో కేసిఆర్ ఉన్నాడని సమాచారం. మూడోసారి కూడా గెలుపుపై ధీమాగా ఉన్న నేపథ్యంలో అసంతృప్త నేతల కారణంగా పార్టీకి మెజారిటీ తగ్గి భారీగా నష్టపోయే అవకాశం ఉంది.దానికి తోడు ఈసారి ఎన్నికల్లో 100కు పైగా సీట్లు గురి పెట్టి సొంతం చేసుకోవాలని చూస్తున్న కేసీఆర్ పార్టీ నుండి ఏ ఒక్కరిని వదులుకోవడానికి సిద్దంగా లేరని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ లో టికెట్లు దక్కని వారికి తమ పార్టీలో టికెట్లను ఇస్తామని బీజేపి, కాంగ్రెస్ పార్టీలు స్పష్టం చేస్తున్నాయి.

ఎలాగైనా ఈసారి బీఆర్ఎస్ కు చెక్ పెట్టాలని పట్టుదలగా ఉన్న కాగ్రెస్, బీజేపిలు బీఆర్ఎస్ ను దెబ్బ తీసే ఏ చిన్న అవకాశాన్నికూడా విడిచిపెట్టడం లేదు. ఈ నేపద్యంలోనే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పెద్దఎత్తున చేరికలను ఆహ్వానిస్తున్నాయి. మరి బీఆర్ఎస్ లో టికెట్ దక్కని వారిని ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా కేసీఆర్ ఎలా బుజ్జగిస్తారో వేచి చూడాల్సిందే

# కౌటికె విఠల్‌కు అరుదైన గౌరవం

## - ఫ్లాగ్ ఫుట్‌బాల్ ఇండియన్ టీంకు - బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ వాస్తవ్యులు  ఎల్ఐసి లో నెం 1 చీఫ్ లైఫ్ ఇన్సూరెన్సు అడ్వైసర్ అయిన కౌటికె విఠల్‌కు అరుదైన గౌరవం లభించింది.

అమెరికన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రమోట్ చేస్తున్న ఫ్లాగ్ ఫుట్‌బాల్ టీమ్ఇండియా కు ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితుల య్యారని అమెరికన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీఈఓ డాక్టర్ సందీప్ చౌదరి వెల్లడించారు.విఠల్ ఈ నెల 20న నగరంలో జరగనున్న నేషనల్ చాంపియన్‌షిప్‌కు చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారు.

మలేషియాలో ఈ ఏడాది అక్టోబర్ 23 నుంచి జరగనున్న ఆసియన్ చాంపియన్ షిప్‌లో ఇండియన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ టీంకు ప్రత్యేక అతిథిగా, బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. నెదర్లాండ్స్‌లో ఈ ఏడాది నవంబర్-డిసెంబర్ మాసాల్లో జరగనున్న అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లో ఇండియన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ టీంకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ఆయన ఇటీవల నియామక పత్రాన్ని అందుకున్నారు.



## కాంగ్రెస్ హై కమాండ్ అలా,

# షర్మిల దారి మరోలా

## - పార్టీ విలీనానికి బ్రేకులు పడ్డాయా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం తుదిదశకు చేరుకున్న చర్చలు చక్రం తిప్పిన డీకే శివకుమార్ అని ఇటీవల ఈ వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. కానీ, శుక్రవారం షర్మిల చేసిన ధర్నా చూస్తుంటే కాంగ్రెస్ లో వైఎస్సార్ టీపీ విలీనానికి బ్రేకులు పడ్డాయా.? ఢిల్లీలో అసలేం జరిగింది అని రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఓ రాజకీయ పార్టీ నడపాలంటే ఆర్థిక, అంగ బలంతో పాటు అనుకూల పరిస్థితులు కూడా ఉండాలి. వైఎస్ షర్మిల ఆర్థికంగా ఎలా ఉన్నప్పటికీ.. అంగబలం, అనుకూల పరిస్థితులు తెలంగాణలోనే లేవనే చెప్పుకోవాలి. ఈ పరిస్థితుల్లో పార్టీ విలీనం వైపు ఆమె అడుగులు వేసినట్లు కనిపిస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ ముందు ఆమె కొన్ని షరతులు పెట్టారు. అదేంటంటే ఒకటి పార్టీలో సముచిత స్థానం, ఉపాధ్యక్షురాలు స్థాయి పదవి ఇవ్వడం. రెండోది తాను కోరుకున్న 10 చోట్ల ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి. మూడో విషయం ఏంటంటే.. లోక్ సభ లేదా రాజ్యసభ సీటు ఇవ్వాలని ఆమె కోరుతున్నట్లు తెలుస్తోంది. ఇలా మూడు ప్రధాన డిమాండ్లు పెట్టినట్లు సమాచారం. ఐతే.. కాంగ్రెస్ పార్టీ దీనికి ఒకే చెబుతూనే ఒక్క షరతు విధించింది. అదేటంటే 10 సీట్లు ఏంటీ మొత్తం అసెంబ్లీ టికెట్స్ నువ్వు కోరుకున్న వాళ్లకే ఇద్దాం కానీ అది తెలంగాణలో కాదు ఆంధ్రప్రదేశ్ లో అని షాక్ ఇచ్చిన పరిస్థితి కనిపిస్తోంది. ఎవరెన్ని చేసినా తెలంగాణ వ్యతిరేకిగా పేరున్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిల అనే ప్రచారం జనాల్లో బాగానే ఉంది. మరికొందరిలో రాజన్న బిడ్డ అనే సానుభూతి ఉంది. కానీ ఈ సమయంలో తెలంగాణ కాంగ్రెస్ లోకి షర్మిలను ఆహ్వానించి ఆంధ్రులను ఆదరించే పార్టీగా ముద్ర వేసుకోడం సరికాదని పార్టీలో భిన్నాభిప్రాయాలున్నాయి. 2019 ఎన్నికల్లో చంద్రబాబుతో పొత్తును బూచిగా చూపించిన సీఎం కేసీఆర్ .. ఈ సారి షర్మిలను చూపిస్తే వచ్చే సీట్లు తగ్గుతాయని హైకమాండ్ భావిస్తోంది. అందుకే తెలంగాణ కాంగ్రెస్ లోకి షర్మిల రాకపోవడమే బెటర్ అనే ఆలోచనలో ఉంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇదే విషయాన్ని పదే పదే హైకమాండ్ కు చెబుతున్నారు.మరోవైపు విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పడిపోయింది. దానికి ఊపిరిపోయాలంటే రాజశేఖర్ బిడ్డ షర్మిలనే కరెక్ట్ ఆప్షన్. అందులోనూ కాంగ్రెస్ క్యాడర్ అంతా రాజశేఖర్ వారసత్వం అని వైసీపీలోకి చేరిపోయింది. ఇప్పుడు మళ్లీ ఆ క్యాడర్ కాంగ్రెస్ వైపు రావాలంటే ఇటువైపు కూడా రాజశేఖర్ రెడ్డి రక్తాన్ని చూపించాలి. ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్ .. బలమైన ప్రతిపక్షాలుగా ఉన్న టీడీపీ, జనసేనలతో పోటీ పడి జనాల్లోకి వెళ్లాలంటే అది షర్మిలతో సాధ్యమవుతోంది. అందుకే ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా లేదా జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో ఏపీ బాధ్యతలు అప్పగించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది. కర్ణాటక నుంచి ఆమెకు రాజ్యసభ సీటు కూడా ఇస్తామని చెబుతున్నారు. షర్మిల పార్టీలోకి వస్తే 2024 ఎన్నికల్లో పెద్దగా ప్రయోజనం లేకపోయినప్పటికీ 2029 ఎన్నికల్లో ఏపీలో బలమైన పార్టీగా మళ్లీ కాంగ్రెస్ కనిపిస్తుంది అన్నది రాహుల్ గాంధీ ఆలోచన. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ అన్నతో గొడవలెందుకు అని తెలంగాణలో పార్టీ పెట్టారు వైఎస్ షర్మిల. తెలంగాణలో పార్టీ నడుపుతూ ఇక్కడ దుకాణం బంద్ పెట్టి.. ఏపీకి ఎందుకు వెళ్లాలన్నది ఆమె నుంచి వినిపిస్తున్న ప్రశ్న. రెండు సీట్లు తక్కువగా ఇచ్చిన పర్లేదు తెలంగాణలోనే ఉంటానని ఆమె గట్టిగా చెబుతోంది. అందుకే ఢిల్లీలో పార్టీ విలీనంపై చర్చలు విఫలమయ్యాయేమో గానీ వెంటనే తెలంగాణకు వచ్చి కేసీఆర్ సర్కార్ కు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. అంటే తాను ఎక్కడికి వెళ్లేది లేదు తెలంగాణలోనే ఉంటానన్న సంకేతాలు కాంగ్రెస్ హైకమాండ్ కు పంపినట్లు అయింది. హైకమాండ్ టార్గెట్ ఒకలా షర్మిల టార్గెట్ మరోలా ఉండటంతో ప్రస్తుతానికైతే కాంగ్రెస్ లో వైఎస్సార్ టీపీ విలీనానికి బ్రేకులు పడినట్లుగానే భావించాలని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ప్రొఫెషనల్ బైక్ రేసర్ అవతారంలో

# రాహుల్ గాంధీ

- లడఖ్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ
- బైక్ పై పాంగాంగ్ సరస్సుకు పయనం
- రాజీవ్ గాంధీ జయంతి
- పాంగాంగ్ సరస్సు వద్ద తండ్రి జయంతి జరుపుకోనున్న రాహుల్





**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్ ఎంపీ, పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ బైక్ రేసర్ అవతారం ఎత్తారు. లడఖ్ పర్యటనలో ఉన్న ఆయన భారత్-చైనా సరిహద్దుల్లోని పాంగాంగ్ సరస్సుకు కేటీఎం 390 బైక్ పై బయల్దేరారు. ఓ ప్రొఫెషనల్ బైకర్ ఎలాంటి దుస్తులు, ఉపకరణాలు ధరిస్తాడో, రాహుల్ అవన్నీ ధరించి బైక్ రైడింగ్ చేశారు. హిమాలయ పర్వత శ్రేణుల్లో రాహుల్ బైక్ విహారం అందరినీ విపరీతంగా ఆకర్షించింది. రేపు (ఆగస్టు 20) దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి. తన తండ్రి జయంతిని రాహుల్ గాంధీ పాంగాంగ్ సరస్సు వద్ద నిర్వహించనున్నారు. ఇక్కడి పర్యాటక శిబిరంలో రాహుల్ నేడు బస చేయనున్నారు. బైక్ రైడింగ్ కు ముందు రాహుల్ మీడియాతో మాట్లాడుతూ, పాంగాంగ్ సరస్సు రమణీయత గురించి తన తండ్రి చెబుతుండగా విన్నానని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ బైక్ రైడింగ్ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State.
Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588